సాక్షి 24|7

కృష్ణాజిల్లా

సోమవారం 28-8-2017



వినాయకుడికి వీడ్కోలు

వినాయక చవితి వేడుకల్లో నిమజ్జన సందడి మొదలైంది. వేడుకల్లో మూడో రోజు ఆదివారం రావడంతో ఎక్కువ మంది విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఆసక్తి చూపారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు చేసిన గణనాథులను ఊరేగింపుగా కృష్ణమ్మ ఒడికి చేరుస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీ దిగువన అఫ్రాన్ సమీపంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతంలో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సందడి నెలకొంది.

- మరిన్ని చిత్రాలు 2లో

▪ అపూర్వ సేవలు



ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. గవర్నర్ నరసింహన్, డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీమోహన్, కలెక్టర్ లక్ష్మీకాంతం, సీపీ గౌతంసవాంగ్ పాల్గొన్నారు.

- 16లో

వ్యభిచార రాకెట్ కలకలం

- పోలీసుల హస్తం ఉందని గుర్తించిన ఉన్నతాధికారులు
- త్వరలోనే చర్యలు తీసుకునే అవకాశం

3లో

ఉప ఎన్నిక ఫలితంపై ఉత్కంఠ

- నంద్యాల ఉప ఎన్నికపై జోరుగా బెట్టింగ్‌లు
- ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా వాసులు

7లో



ఆత్మీయ సత్కారం

భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) ఆధ్వర్యాన విజయవాడలోని ఐవీ ప్యాలెస్‌లో ఆదివారం 'క్రిమినల్ లా అండ్ మ్యారేజీ' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ లావు నాగేశ్వరరావును హైకోర్టు జడ్జి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, ఐఏఎల్ ప్రతినిధులు ఆర్ఎస్ చీమా, జితేంద్ర శర్మ, బి.ప్రభాకర్, చలసాని అజయ్‌కుమార్ తదితరులు గజమాలలతో సన్మానిస్తున్న చిత్రమిది.

- మెయిన్‌లో

నిమజ్జన సందడి



నిమజ్జనం కోసం ఎదురుచూపులు





నదిలో వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం చేస్తున్న భక్తులు

వినాయక చవితి వేడుకల్లో నిమజ్జన సందడి మొదలైంది. వేడుకల్లో మూడో రోజు ఆదివారం రావడంతో ఎక్కువ మంది నిమజ్జనం చేసేందుకు ఆసక్తి చూపారు. మూడు రోజులపాటు పూజలు చేసిన గణనాథులను ఊరేగింపుగా కృష్ణమ్మ ఒడికి చేర్చారు. నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విగ్రహాలను తీరుకురావడంతో ప్రకాశం బ్యారేజీ దిగువన అఫ్రాన్ సమీపంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతంలో సందడి నెలకొంది. ఆటోలు, లారీలపై చిన్న సైజు నుంచి భారీ వినాయక విగ్రహాలను నిమజ్జానికి తరలిస్తున్నారు. నిమజ్జన ఏర్పాట్లను పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్, కార్పొరేషన్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. విగ్రహాలను నదిలో నిమజ్జనం చేసేందుకు రెండు భారీ క్రేన్‌లను అందుబాటులో ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు 350 వరకు విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

– కృష్ణలంక (విజయవాడ తూర్పు)



నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథుడు



చిన్నిగణపయ్యలు...



చివరి సారిగా...



క్రేన్ సాయంతో నదిలో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న ప్రత్యేక సిబ్బంది

పున్నమి, భవానీఘాట్‌లలో
నిమజ్జనం నిషేధం

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : స్థానిక పున్నమి, భవానీఘాట్‌లలో వినాయక విగ్రహాల నిమజ్జనాలను నిషేధించారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారులు ఘాట్‌లలో బోర్డులు ఏర్పాటు చేశారు. నదిలోకి విగ్రహాలను తీసుకువెళ్లకుండా పున్నమి ఘాట్‌లో పెద్దపెద్ద సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేశారు. డెప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులను కాపలా పెట్టారు. దీంతో ఇళ్లలో పూజలు చేసుకున్న స్థానికులు చిన్నచిన్న వినాయకుని ప్రతిమలను మాత్రమే ఈ ఘాట్లలో నిమజ్జనం చేసుకుంటున్నారు. కొన్ని దశాబ్దాలుగా ఈ ఘాట్‌లలో వినాయక విగ్రహాల నిమజ్జనం భారీగా జరిగేది. పుష్కరాల సందర్భంగా ఇక్కడ ఘాట్లను నిర్మించడం, మెట్లకు సుమారు ఆరు అడుగుల దూరంలో రెయిలింగ్ ఏర్పాటు చేయడంతో నిమజ్జనం చేసేందుకు అవకాశం లేదు.

రాయ‘బేరాలు’

- కార్పొరేషన్‌లో హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు బేరం
- నిబంధనలకు నీళ్లు..
- డీఎంఏ ఆదేశాలు బేఖాతరు



నగరపాలక సంస్థ కార్యాలయం

24: నగరపాలక సంస్థలో భర్తీ చేయాల్సిన హెల్త్ అసిస్టెంట్ పోస్టులు

9: జీఓ నంబరు 780 ప్రకారం ప్రస్తుతం అర్హత ఉన్న మేస్త్రీలు

రూ.2 లక్షలు : అనర్హులకు పోస్టులు ఇచ్చేందుకు వసూలు చేస్తున్న మొత్తం

విజయవాడ సెంట్రల్ :

నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో కాసుల వర్షం కురిపించే హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి జోరుగా రాయ‘బేరాలు’ సాగుతున్నాయి. ఒక్కో పోస్టుకు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు ధర నిర్ణయించినట్లు సమాచారం. నగరపాలక సంస్థలో మొత్తం 24 హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. అన్ని పోస్టులకూ 2000 సంవత్సరం నుంచి మేస్త్రీలు, వర్కర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియెట్ ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపుల్లో ఉత్తీర్ణులైన శానిటరీ మేస్త్రీలతో హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ) జూలై 14న నగరపాలక సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విధి విధనాలు ఖరారు చేస్తూ జీఓ నంబర్ 780 జారీ చేశారు. ఈ జీఓ ప్రకారమే పోస్టులు భర్తీ చేయాలని ప్రస్తుతం డీఎంఏ కన్నబాబు కూడా ఇటీవల ఆదేశించారు. అయితే, ప్రస్తుతం నగరపాలక సంస్థలో 101 మంది శానిటరీ మేస్త్రీలు ఉండగా, వారిలో 780 జీఓ ప్రకారం 9 మంది మాత్రమే అర్హులు ఉన్నట్లు సమాచారం.

పాత జీఓను అడ్డం పెట్టుకుని...

జీఓ నంబర్ 780 ప్రకారం తొమ్మిది మంది మేస్త్రీలకు మాత్రమే హెల్త్ అసిస్టెంట్ పోస్టులు పొందేందుకు అర్హతలు ఉండటంతో... మిగిలిన పోస్టులను అడ్డదారిలో అమ్ముకుని సొమ్ము చేసుకోవాలని కొందరు ద్వితీయ శ్రేణి అధికారులు పైరవీలు సాగిస్తున్నారు. ఇందుకోసం జీఓ నంబర్ 780ని బయటకు రాకుండా, పాత జీఓను తెరపైకి తీసుకొస్తున్నారు. గతంలో ఉన్న జీఓ నంబర్ 43 ప్రకారం ఏ గ్రూపులో అయినా ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై, డిప్లొమా ఇన్ శానిటేషన్ టెక్నాలజీ కోర్సును పూర్తి చేసిన వారు హెల్త్ అసిస్టెంట్ పోస్టుకు అర్హులు. కాబట్టి ఇప్పుడు జీఓ నంబర్ 43ను తెరపైకి తెచ్చి అక్రమాలకు పాల్పడాలని ప్రజారోగ్య శాఖకు చెందిన కొందరు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే తమకు అనుకూలంగా ఉండే మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేసి డబ్బులు రెడీ చేసుకుంటే పోస్టులు భర్తీ చేసేద్దామని చెప్పినట్లు తెలిసింది. పోస్టుల భర్తీకి సంబంధించి స్టాండింగ్ కమిటీలో మేయర్, సభ్యులను ఒప్పిస్తానని, ఇందుకు కొంత ఖర్చవుతోందంటూ పైరవీలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అర్హులైన ఉద్యోగులు తొమ్మిది మందే ఉన్నారు. కాబట్టి మిగితా 15 పోస్టుల నియామకానికి సంబంధించి ఏం నిర్ణయం తీసుకోవాలని అధికారులు ప్రభుత్వానికి లేఖ రాయాల్సి ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా కొందరు అధికారులు పోస్టులను బేరం పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, ఎటువంటి అక్రమాలు తమ దృష్టికి రాలేదని ప్రజారోగ్య శాఖ ఉన్నతాధికారులు చెబుతుండటం గమనార్హం. కమిషనర్ పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తేనే అర్హులకు న్యాయం జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

హడావుడి ఎందుకంటే...

నగరపాలక సంస్థ ఉద్యోగులకు నవంబర్ నుంచి 010 పద్దు ద్వారా జీతాలు మంజూరయ్యే అవకాశం ఉంది. ఈలోపు పోస్టులు భర్తీ చేయకపోతే ప్రభుత్వం నేరుగా నియామకాలు చేపట్టే అవకాశం ఉంటుంది. అందువల్ల 010 పద్దు అమల్లోకి వచ్చేలోపు హడావుడిగా పోస్టులు భర్తీ చేసేయాలని అధికారులు హడావుడి చేస్తున్నట్లు తెలిసింది.



- కిందిస్థాయి పోలీసుల హస్తం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం
- అధికార పార్టీ కార్పొరేటరే సూత్రధారి
- ఓ ఎస్సై, కానిస్టేబుళ్ల పాత్ర కూడా..
- త్వరలోనే చర్యలు?

వ్యభిచార రాకెట్ కలకలం

సాక్షి, అమరావతి బ్యూరో : రాజధానిలో అసాంఘిక కార్యకలాపాలకు అండదండలు అందించడంలో రాజకీయ నేతలను పోలీసులు అనుసరిస్తున్నారు. వ్యభిచార రాకెట్ నిర్వహణలోనూ అధికార పార్టీ చోటా నేతలే కాదు.. కిందిస్థాయి పోలీస్ అధికారులు, సిబ్బంది అండదండలు ఉండటం విస్మయపరుస్తోంది. కొన్నిరోజుల క్రితం విజయవాడలో వెలుగు చూసిన ఓ వ్యభిచార రాకెట్‌ను అధికార పార్టీ కార్పొరేటరే సూత్రధారి అనే విషయం వెలుగుచూసింది. జిల్లాలో ఇటీవల బయటపడిన వ్యభిచార రాకెట్‌కు పోలీసుల అండదండలు ఉన్నాయన్న విషయం విస్తుగొలుపుతోంది. ఆ పోలీసులపై జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి త్వరలోనే చర్యలు తీసుకోనున్నారని తెలుస్తోంది.

పోలీసుల అండతోనే..

జిల్లాలో ఇటీవల ఓ వ్యభిచార రాకెట్ బయటపడింది. ఆ రాకెట్ నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఆ రాకెట్‌కు కొందరు పోలీసుల అండదండలు ఉన్నాయనే విషయాన్ని జిల్లా ఎస్పీ త్రిపాఠికి కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన దర్యాప్తునకు ఆదేశించారు. ఆ దర్యాప్తులో విస్మయకర వాస్తవాలు వెలుగుచూశాయి. ప్రస్తుతం సెలవులో ఉన్న ఓ ఎస్సైతోపాటు ముగ్గురు కానిస్టేబుళ్ల సహకారంతోనే ఆ వ్యభిచార రాకెట్ కొనసాగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. దాదాపు ఏడాదికిపైగా ఆ రాకెట్‌ను నిర్వహించారు. పోలీసుల అండదండలు ఉండటంతో నిర్వాహకులు దర్జాగా ఆ వ్యభిచార రాకెట్‌ను నిర్వహించేవారని తెలుస్తోంది. విజయవాడతోపాటు వివిధ ప్రాంతాల నుంచి యువతులను రప్పించి ఈ రాకెట్ నిర్వహించారు. దీనిపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయింది.

బ్లాక్‌మెయిలింగ్ దందా

ఈ ముఠా కేవలం వ్యభిచార రాకెట్‌తోపాటు బ్లాక్‌మెయిలింగ్ దందా కూడా పాల్పడటం గమనార్హం. వీడియోలు తీసి విటులను బ్లాక్‌మెయిల్ చేయసాగారు. అలా దాదాపు 50మంది విటులను బ్లాక్ మెయిల్ చేసి ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేశారు. పోలీసుల అండదండలు ఉండటంతోనే ఈ ముఠా అంతగా తమ దందాను కొనసాగించిందని తేలింది.

పోలీసులపై త్వరలో చర్యలు?

దీనిపై సమాచారం అందడంలో జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఓ పోలీసు బృందంతో దాడి చేయించారు. రాకెట్ నిర్వహకులను అరెస్టు చేశారు. కానీ, పలు ఫిర్యాదు రావడంతో ఎస్పీ ఈ వ్యవహారంపై లోతుగా విచారణకు ఆదేశించారు. ఆ దర్యాప్తులో విస్మయకర వాస్తవాలు వెలుగుచూశాయి. ఓ ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ల అండదండలతోనే ఆ వ్యభిచార ముఠా కార్యకలాపాలు సాగించిందని ప్రాథమికంగా నిర్ధారించారు. కొన్ని నెలలుగా సెలవులో ఉన్న ఆ ఎస్సై, కానిస్టేబుళ్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. జిల్లాలో ఇలాంటి రాకెట్లు ఇంకా ఎక్కడైనా ఉన్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తునకు ఎస్పీ త్రిపాఠి ఆదేశించారని సమాచారం.

దుర్గగుడి అభివృద్ధి పనుల పరిశీలన

వాస్తుకు విరుద్ధంగా పనులు? - నివేదిక ఇవ్వనున్న ఆగమ సలహాదారు



ఆశీర్వచన మండపంలో ఆగమ సలహాదారుడు యాజులుతో ట్రస్టు బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గగుడిపై జరుగుతున్న పనులను ఆదివారం దేవస్థాన ఆగమ సలహాదారుడు మద్దూరి వెంకటేశ్వరయాజులు పరిశీలించారు. దుర్గగుడిపై జరుగుతున్న పనులు వాస్తుకు విరుద్ధంగా జరుగుతుండటంతో ట్రస్టు బోర్డు సభ్యులు దేవాదాయ శాఖ పీఎస్‌కు, జిల్లా మంత్రి దేవినేని ఉమాకు ఫిర్యాదు చేశారు. ఆలయంలో జరుగుతున్న పనులను ఆగమ సలహాదారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని మంత్రి దేవినేని ఉమా కోరారు. మంత్రి సూచన మేరకు ఆదివారం దుర్గగుడి దేవస్థానానికి విచ్చేసిన ఆగమ సలహాదారు మద్దూర వెంకటేశ్వర యాజులు దేవస్థానంపై దక్షిణంగా జరుగుతున్న వాటర్ ఫాల్స్ నిర్మాణ పనులు, నైరుతిలో నిర్మిస్తున్న యాగశాల పనులను పరిశీలించారు. పనుల పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం రాజగోపురం సమీపంలోని ఆశీర్వచన మండపంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులైన పద్మశేఖర్, యీది సాంబశివరావు, బడేటి ధర్మారావు మరికొందరు మద్దూరి వెంకటేశ్వరయాజులతో సమావేశమయ్యారు. పనులపై ట్రస్టు బోర్డు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడం గురించి వివరించారు. పనులపై నివేదికను మంత్రికి అందజేస్తామని వెంకటేశ్వర యాజులు పేర్కొన్నట్లు సమాచారం.



మాట్లాడుతున్న డాక్టర్ జి.సమరం

'ముహూర్తాలు మూఢనమ్మకమే'

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : మంచి ముహూర్తం, చెడు సమయం అనేవి మూఢనమ్మకాలేనని ప్రముఖ వైద్యుడు జి.సమరం అన్నారు. అన్ని రోజులు మంచిరోజులేనని, ముహూర్తాలు నమ్మకోవడం మనిషిలోని వివేకాన్ని మౌఢ్యానికి తాకట్టు పెట్టడమేనని ఆయన పేర్కొన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రంలో 'ముహూర్తాల్లో శాస్త్రీయత ఎంత?' అనే అంశంపై ఆదివారం సదస్సు జరిగింది. సమరం మాట్లాడుతూ ఏ పనికైనా అమావాస్య మంచికాదనుకుంటారని, విద్యను, వివేకాన్ని, విజ్ఞతను వదిలి అమావాస్య చెడ్డదనుకోవడం హాస్యస్పదమన్నారు. మంచి, చెడు ఘడియలు, పంచాంగం ప్రకారం పేర్కొంటారని, అసలు పంచాంగమే అశాస్త్రీయమైనదన్నారు. జ్యోతిష్య శాస్త్రం, పంచాంగం ఇవన్నీ గ్రహాలు, నక్షత్రాలు, వాటి స్థితిగతుల ఊహాగానాల మీద సిద్ధాంతీకరించినట్లు తెలిపారు. ఈ సదస్సుకు నాస్తిక మిత్రమండలి అధ్యక్షుడు హరి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, డాక్టర్ మారు, రశ్మి, డాక్టర్ కీర్తి, డాక్టర్ విజయం, నియంత తదితరులు పాల్గొన్నారు.

రూ.7లక్షల విలువచేసే గ్రానైట్ రాయి స్వాధీనం



మైలవరం : అక్రమంగా మూడు లారీల్లో తరలిస్తున్న గ్రానైట్ రాయిని విజిలెన్స్ అధికారులు మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలో ఆదివారం అదుపులోకి తీసుకుని మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి మహారాష్ట్రలోని పూణే గ్రామానికి ఈ రాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడిచేసి మండలంలోని మొర్సుమల్లి వద్ద లారీలను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సీఐ అబ్దుల్ నబీ తెలిపారు. వీరి వద్ద ఎటువంటి బిల్లులు లేవన్నారు. అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ రాయి ధర సుమారు రూ.7లక్షల వరకూ ఉంటుందని చెప్పారు. ఈ దాడుల్లో మైనింగ్ విజిలెన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కల్తీనెయ్యి లారీ పట్టివేత



ఇబ్రహీంపట్నం (మైలవరం) : కల్తీ నెయ్యి రవాణా చేస్తున్న డీసీఎం లారీని ఇబ్రహీంపట్నం పోలీసులు శనివారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. స్థానిక రింగ్ సెంటర్‌లో లారీలు తనిఖీ చేస్తున్న సమయంలో ఏపీ 29టీ 5815 నంబర్ కలిగిన లారీలో సుమారు 150 పాలక్యాన్లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అందుకు తగిన పత్రాలు చూపమని అడిగారు. విజయవాడ కానూరు నుంచి శ్రీకాకుళం జిల్లాకు రిఫైండ్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు ఉన్న బిల్లులు చూపించారు. పాలక్యాన్లలో రిఫైండ్ ఆయిల్ సరఫరా చేయటమేమిటని అనుమానంతో క్యాన్లు పరిశీలించారు. కల్తీ నెయ్యి ఉన్నట్లు గుర్తించిన ఎస్ఐ శ్రీను లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. క్యాన్‌కు 40 లీటర్ల చొప్పున సుమారు 6వేల లీటర్ల కల్తీనెయ్యి ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. క్యాన్లలో ఉన్నది కల్తీనెయ్యా లేక రిఫైండ్ ఆయిలా అనే విషయం ఫుడ్‌సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ నిర్ధారించాల్సి ఉందన్నారు. అనంతరం కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఐ చవాన్ తెలిపారు.

బ్రాహ్మణ సామాజిక అభివృద్ధికి కృషి



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : బ్రాహ్మణ సామాజికవర్గ అభ్యున్నతి, సంక్షేమం కోసం బ్రాహ్మణ సేవా సంఘం లాభాపేక్ష లేకుండా కృషి చేస్తోందని బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు వెంకటబల రామకృష్ణమూర్తి పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలోని కల్యాణ మండపంలో బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులను బ్రాహ్మణ సమాజం నిరంతరం పరిశీలిస్తూ ఉండాలన్నారు. బ్రాహ్మణుల ఆచార, వ్యవహారాలను సమాజం ఎప్పుడూ గమనిస్తూ ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజానికి మార్గదర్శకత్వం వహించే స్థితిలో బ్రాహ్మణులు ఉండాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర నలుమూలల నుంచి వేదికకు హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి తణుకు రామకృష్ణ,, కోశాధికారి పెద్దిబొట్ల కాశీవిశ్వనాథం, సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి, సిద్ధాంతి కావూరి సూర్యనారాయణమూర్తి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

మన కైకలూరు

4 కృష్ణాజిల్లా | సోమవారం | ఆగస్టు | 28 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ; ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	27-08-17	2-09-17
శ్రీనివాస	27-08-17	2-09-17
కనకదుర్గ	27-08-17	2-09-17
శ్రీవాణి	27-08-17	2-09-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	27-08-17	2-09-17
శివశివాణి	27-08-17	2-09-17

ఈ రోజు


విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **ముదినేపల్లి రూరల్ :** ముదినేపల్లి, శ్రీహరిపురం గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించ వచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.
- **కైకలూరు :** మండలంలోని కొట్టాడ, జంగంపాడు, రాజుల కొట్టాడ, బొల్లినంపాడు అగ్రహారం, రామచంద్రాపురం అగ్రహారం గ్రామాల్లో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఏవీఎల్ శ్రీనివాసరావు చెప్పారు.
- **మండవల్లి:** మండవల్లి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్‌వి. సురేష్ తెలిపారు.

వీఐపీ డైరీ

- **ముదినేపల్లి రూరల్ :** తహసీల్దార్ ఎం. సూర్యారావు, ఎంపీడీఓ కె.మణికుమార్ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.
- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ విజయవాడలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.
- తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీఓ వి. పూర్ణచంద్రరావు సోమవారం కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	: అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి	: జయజానికి నాయక
మాగంటి	: వివేకం
ముదినేపల్లి:	
పూర్ణిమా థియేటర్	: ఫిదా

అకటా...నిమజ్జనానికి నీరు కటకట!

- పంట కాల్వల్లో కదలని నీరు
- గణనాథుల నిమజ్జనానికి కిలోమీటర్లు పయనం
- చవితి పందిళ్ల నిర్వాహకుల్లో ఆవేదన

కైకలూరు : గణపయ్య నిమజ్జనానికి విఘ్నాల పరంపర కొనసాగుతోంది. గణపతి నవరాత్రి వేడుకలు ముగిసిన తర్వాత పూజలందుకున్న బొజ్జగణపయ్యను పంట కాల్వల్లో, చెరువుల్లో నిమజ్జనం చేయడం అనవాయితీ. ట్రాక్టర్లపై ఊరేగిస్తూ.. పరస్పరం గులాబ్‌లు జల్లుకుంటూ కోలాహలంగా విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తుంటారు. అలాంటిది స్వామి వారి నిమజ్జనానికి నీరు కరువైంది. జిల్లా శివారు కైకలూరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పంట కాల్వల్లో తగినంత నీరు లేదు. దీంతో విగ్రహాల నిమజ్జనాలకు నిర్వాహకులు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది.

కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 270 గణపతి విగ్రహాలను పందిళ్లలో ఈ ఏడాది ఏర్పాటు చేశారు. ఒక్కో విగ్రహం 4 అడుగుల నుంచి 12 అడుగుల వరకు ఉంది. ప్రస్తుత పరిస్థితిల్లో కాల్వల్లో అడుగు లోతు కూడా నీరు లేదు. ఈ కారణంగా పంట కాల్వల్లో విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశం కనిపించడం లేదు. మండల శివారు గ్రామాల్లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. విఘ్నాలను తొలగించే వినాయక చవితిని ఎంతో అట్టహాసంగా జరుపుతున్న నిర్వాహకులు నిమజ్జనానికి నీరు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నీరు లేక వెలవెలబోతున్న కైకలూరు పోల్‌రాజ్ కాల్వలో చవితి సామాగ్రిని నిమజ్జనం చేస్తున్న భక్తుడు

కిలోమీటర్లు దూరం ప్రయాణం..

పూర్వం పంట కాల్వల్లో నీరు పుష్కలంగా పారేది. దీంతో ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను అక్కడే నిర్వహించేవారు. రాను రాను జిల్లా శివారు ప్రాంతమైన కైకలూరు నియోజకవర్గానికి నీటి కొరత తారస్థాయికి చేరింది. అడపాదడాపా నీటిని విడుదల చేస్తున్నా గ్రామాల్లో తాగునీటి చెరువులకే సరిపోవడం లేదు. పలు మండలాల్లో విగ్రహాల నిమజ్జనాలను డ్రెయిన్లు, చేపల చెరువుల్లో ముగిస్తున్నారు. ఇందుకోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఇరిగేషన్ అధికారులు మాత్రం కాల్వలకు నీటిని విడుదల చేశారని శివారు గ్రామాలకు నీరు చేరుతుందని చెబుతున్నారు.

పట్టిసీమ నీరు ఏమైనట్లు?

పట్టిసీమ నీరు వచ్చేసిందని నియోజకవర్గంలో ఇక నీటి సమస్య ఉండదని పదేపదే టీడీపీ నేతలు ఊదరగొట్టారు. తీరా చూస్తే అప్పుడప్పుడు నీటిని విడుదల చేయడం మినహా పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయలేదు. శివారు గ్రామాలలో తాగు నీటి సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఇదిలా ఉంటే ఆక్వా చెరువులకూ నీటి అవసరం ఇప్పుడు అధికంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

కార్తికేయుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ముదినేపల్లి రూరల్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. జిల్లాలోని నలు మూలల నుంచి ఉదయానికే ఆలయానికి చేరుకుని పుట్టలో పాలు పోసేందుకు బారులు తీరారు. నాగ బంధాల వద్ద మహిళలు పూజలు చేసేందుకు పోటీ పడ్డారు. పాల పొంగళ్ల శాల వద్ద నైవేద్యాలు తయారు చేసి స్వామికి సమర్పించారు. పలువురు భక్తులు పిల్లలతో పుట్టబూరెలు పోయించి స్వామి సన్నిధిలోని ఊయలలో వేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. గోకులంలోని గోవులకు మహిళలు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

ముదినేపల్లి రూరల్ : అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సింగరాయపాలెంలో శనివారం జరిగింది. మండలంలోని చేవూరు దళిత వాడకు చెందిన బొజ్జా ప్రకాశరావు(63) సింగరాయపాలెంలోని మద్యం షాపులో శుక్రవారమంతా అతిగా మద్యం సేవించాడు. శనివారం ఉదయం షాపు తెరిచేందుకు వచ్చిన సిబ్బంది ప్రకాశరావు అపస్మారక స్థితిలో షాపు వద్ద పడి ఉండడాన్ని గమనించి ముదినేపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు గుడివాడ ఏరియా ప్రభుత్వాస్పత్రికి పంపగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించాడు. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వి.రాజేంద్ర ప్రసాద్ ఆదివారం తెలిపారు.

ఘనంగా గణపతి హోమం

ముదినేపల్లి రూరల్ : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శ్రీహరిపురం రామాలయం వద్ద ఆదివారం గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు గణపతి హోమాన్ని నిర్వహిస్తున్నారు. యాజ్ఞీకబ్రహ్మ ఆసూరి రంగ నాథాచార్యులు (చిన్నారి) ఆధ్వర్యంలో ఆనందాసు సురేష్, మాధవి, ఆనందాసు రాజేష్, విజయదుర్గ దంపతులు హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం

కైకలూరు : స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో ది. కైకలూరు ఫొటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా ఆటపాక గ్రామానికి చెందిన కసగాల శ్యామ్ సువర్ణరాజు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా అడివి కృష్ణ, సాగర్‌బాబు, టి.ఎన్.ఆచారీలు, ఉపాధ్యక్షుడిగా వీరవల్లి రాంబాబు, సెక్రటరీగా మోరు సురేష్‌బాబు, జాయింట్ సెక్రటరీగా మోరు లాజరు, ట్రెజరర్‌గా ఎస్.సుబ్రహ్మణ్యం, జాయింట్ ట్రెజరర్‌గా ప్రసాదు ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు.

వినాయకుడికి జనసేన నేతల పూజలు



కోరుకొల్లు (కైకలూరు) : జనసేన అధినేత పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు చేస్తున్న వారోత్సవాల్లో భాగంగా కలిదిండి మండలం కోరుకొల్లు వినాయక దేవాలయంలో ఆదివారం అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజా సమస్యలపై పోరాట పటిమ ప్రదర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేసిరెడ్డి బలరాం, నల్లగోపుల చలపతి, కొల్లి వరప్రసాద్ (బాబి), చెన్నంశెట్టి ఫణి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

31న దేవీ శరన్నవరాత్రుల స్తంభ ముహూర్తం

కైకలూరు : స్థానిక శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానంలో శ్రీ చండీ మహాయోగ సహిత శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 31వతేదీ ఉదయం 8.01 గంటలకు స్తంభ ముహూర్తం జరుగుతుందని ఆలయ మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావు ఆదివారం చెప్పారు. కైకలూరుకు చెందిన నంబూరి ప్రతాపరాజు దంపతులు స్తంభ ముహూర్త కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

రుణమాఫీ బకాయిలు చెల్లించాలి

ముదినేపల్లి రూరల్ : రుణమాఫీ మూడో విడత బకాయిలు రైతుల ఖాతాలకు వెంటనే జమ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మూకల నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదినేపల్లిలో ఆదివారం మాట్లాడుతూ సార్వా వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో పెట్టుబడుల్లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడినట్లు ఆవేదన చెందారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసినా పంట రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో రుణమాఫీ బకాయిలు విడుదల చేస్తే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

రోడ్లపై వాననీటితో ఇక్కట్లు

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లపై వాన నీటితో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు నరకయాతన పడుతున్నారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.

స్థానిక సెంటర్‌లో

స్థానిక సెంటర్‌లో కత్తిపూడి–పామర్రు 214 జాతీయ రహదారి వెంబడి వాన నీరు రహదారి వెంబడి నిలచింది. దీంతో ప్రజలు వాహనదారుల రాకపోకలు సాగించటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురదగా ఉన్న ప్రాంతంలోనే ఆర్టీసీ బస్‌లు ఆపుతున్నారు. దీంతో బస్‌లు ఎక్కడానికి, దిగడానికి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

స్టేషన్‌రోడ్‌లో నిలచిన వాన నీరు

మండవల్లి స్టేషన్‌రోడ్ ఆర్‌అండ్ బీ రోడ్ పక్కన వాన నీరు ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నీరు నిలవడంతో స్టేషన్ నుంచి రైలుదిగి వచ్చే ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు నానా తంటాలు పడుతున్నారు. రాత్రి సమయంలో రైలుదిగి వచ్చే ప్రయాణికులు మరింత అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, మహిళలు వర్షం నీటిలో దిగి రావడానికి పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఎంపీడీఓ కార్యాలయం వద్ద

స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద వాన నీరు నిలచి అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. దీని ఎదురుగా ఎంఈఓ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం, ఎన్‌ఆర్‌జీఈఎస్ కార్యాలయాలు ఉన్నాయి. వర్షం నీటి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వర్షం నీటితో ఉన్న ఏరియాలను అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.


మండవల్లి సెంటర్‌లో రోడ్డు వెంబడి వాన నీరు


ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిలిచిన వాన నీరు

నాల్గో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడుగా కోటేశ్వరరావు



కైకలూరు : నియోజకవర్గ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా కైకలూరుకు చెందిన ఎస్. కోటే శ్వరరావు (జెడ్పీహెచ్ఎస్, భుజబలపట్నం) ఎన్నికయ్యారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు సంబంధించి కైకలూరు పంచాయతీ సమితి యూనిట్ ఎన్నికలు కైకలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం జరిగాయి. సంఘ జిల్లా అధ్యక్షుడు జె.శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా ఈశ్వరరావు (ఎంపీడీఓ కార్యాలయం,ముదినేపల్లి),సెక్రటరీగా ఎమ్మార్వీరంగారావు (జెడ్పీహెచ్ఎస్, కోరుకొల్లు), ట్రెజరర్‌గా ఎండీ.ఎస్కె గౌసియా (జెడ్పీహెచ్ఎస్, పెదపాలపర్రు), జాయింట్ సెక్రటరీగా బోయిన బేబమ్మ (జెడ్పీహెచ్ఎస్, కలిదిండి), కో–ఆప్షన్ సభ్యుడిగా పి.విజయ్‌కుమార్ (ఎంపీడీఓ కార్యాలయం, మండవల్లి), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం.ప్రసాద్ (జెడ్పీహెచ్ఎస్, గురజ)లు ఎన్నికయ్యారు. సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ తెలిపింది.

జేసీబీతో రోడ్లు బాగుజేత

మండవల్లి: స్థానిక మండవల్లిలో పంచాయతీలోని ఎనిమిది రోడ్లకు మట్టితోలి చదును చేస్తున్నారు. కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నామని, అనంతరం గ్రావెల్ వేసి తర్వాత సీసీ రోడ్లుగా మారుస్తామని చెప్పారు. మరికొన్ని రోడ్లు ఉన్నాయని వాటికి మట్టి తోలనున్నట్లు తెలిపారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు భేష్

కైకలూరు : పేదలకు సాయమందించడంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని పలువురు వ్యక్తులు కొనియాడారు. సంస్థ అధ్యక్షుడు గురజాడ ఉదయ శంకర్ నివాసంలో ఆదివారం పేద విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. పి.మౌనిక (సెకండ్ బీబీఏ)కు రూ.4వేలు, జి.ప్రియాంక (థర్డ్ బీకాం,)కు రూ.4వేలు, పి.కెజీయా (ఇంటర్)కు రూ.2వేలు, ఎస్.రాజ్‌కుమార్ (పాలిటెక్నిక్)కు రూ.5వేల సాయాన్ని పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు గురజాడ మాట్లాడుతూ సంస్థను 2011లో ప్రారంభించామని, ఇప్పటి వరకు 1200 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించామన్నారు. ఏటా నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా నోటు పుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల చిన్నారులు కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం గమనించామన్నారు. అటువంటి వారికి సంస్థ తరపున చెప్పులు అందిస్తామని చెప్పారు. సంస్థ సభ్యులు వైస్ ఎంపీపీ ఎంఏ.రహీం మాట్లాడుతూ మనం సంపాదించిన ధనంలో కొంత పేదలకు సాయం చేయడంలో ఉన్న తృప్తి మరో పనిలో ఉండదన్నారు. పేదలకు హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడటం గర్వంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో చెప్పులతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు, టైలను అందించే యోచన చేస్తున్నామన్నారు. సాయమందిస్తున్న ప్రతీ దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గాధంశెట్టి నాగరాజారావు, పెరుమాళ్ల పూర్ణచంద్రరావు, గురజాడ జగన్నాథం, హరిమోహన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నగదు సాయం చేస్తున్న సభ్యులు

చర్చిలో వృద్ధులకు పింఛన్ల పంపిణీ



ముదినేపల్లి రూరల్ : మండలంలోని కొరగుంటపాలెం ఇమ్మానియేలు చర్చిలో పాస్టర్ ఉచ్చుల విజయ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధులకు పింఛన్లు ఆదివారం పంపిణీ చేశారు. గ్రామంలో కులమతాలకతీతంగా ఎంపిక చేసిన 30 మంది వృద్ధులకు ప్రతినెలా రూ.100 చొప్పున పింఛను, 5 కిలోల బియ్యాన్ని పాస్టర్ విజయకుమార్ అందిస్తున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అచ్యుత రాంబాబు పాల్గొని వృద్ధులకు బియ్యం, పింఛన్లు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ వి.స్పర్జన్‌రాజు, తూము శ్రీను పాల్గొన్నారు.

కొనసాగుతున్న వినాయక చవితి వేడుకలు

కైకలూరు : వినాయక చవితి వేడుకలు గ్రామాల్లో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఆయా చవితి పందిర్ల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు జరిగాయి. కైకలూరు అడవి నాయుడు సెంటర్ వద్ద కూరగాయిలు, పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో 43వ వార్షిక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు పంజా సత్యం, గుగ్గిలపు వెంకటరత్నం (పెదకాపు), నిమ్మల సాయి, కొండవీటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆటపాకలో 16వ వార్షిక నవరాత్రి గణపతి ఉత్సవాలు సింగంశెట్టి రాము ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. కలిదిండి మండలం కోరుకొల్లు పాత రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక పందిరిలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.


కైకలూరు అడవినాయుడు సెంటర్ వద్ద..


కోరుకొల్లు పాతరామాలయం వద్ద..


ఆటపాకలో...

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. ఖర్చులు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు సెప్టెంబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి



సదస్సులో మాట్లాడుతున్న రమాదేవి

గన్నవరం రూరల్ (గన్నవరం) : చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. గన్నవరంలోని అట్లూరు శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో ఐద్వా, సీపీఎం సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం డివిజన్ అధ్యక్షురాలు చిటికెల వెంకటలక్ష్మి అధ్యక్షతన వహించారు. రమాదేవి మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి అమలులో విస్మరించిందని విమర్శించారు. బీజేపీ, టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడచినా బిల్లును పార్లమెంట్‌లో పెట్టలేదని ఆరోపించారు. వెంటనే మహిళా రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోకపోతే ఐద్వా ఆధ్వర్యాన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. మహిళా సమానత్వం కోసం మహిళలందరూ ఐక్యంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త ఎం.మాధవి, జిల్లా కార్యదర్శి పి.విజయ, అధ్యక్షురాలు ఎం.జయమ్మ, ఎస్.కమల పాల్గొన్నారు.

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు గురువారం రాజమండ్రిలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ మచిలీపట్నంలో జరిగే మీకోసంలో పాల్గొంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అంనతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	:	176
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

అంతటా ఉత్కంఠ

- అందరిచూపూ నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్‌వైపే
- గుడివాడ కేంద్రంగా బెట్టింగ్ జోరు
- రెండు రోజుల్లో రూ.20 కోట్లకుపైగా చేతులు మారిన వైనం
- నేటి ఫలితాలపై జిల్లాలో పెరిగిన ఆసక్తి



సాక్షి, మచిలీపట్నం : నంద్యాలలో ఏ పార్టీ జెండా ఎగురుతుంది? ఎవరు గెలుస్తారు? ఎంత మెజార్టీ వస్తుంది? నేడు ఉప ఎన్నిక ఫలితం విడుదల కానున్న నేపథ్యంలో జిల్లాలో ఇదే చర్చ సాగుతోంది. ఉద్యోగ, సామాన్య, రాజకీయ వర్గాలనే బేధం లేకుండా ఉప ఎన్నిక ఫలితం అన్ని వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. దీనికితోడు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలపై ఉప ఎన్నిక ఫలితాలు పడనున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీ దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ఇద్దరు కలిసినా.. నంద్యాల ఉప ఎన్నిక గురించే చర్చించుకుంటున్నారు. గెలుపు ఎవరిని వరించబోతోంది? వైఎస్సార్ సీపీనా? లేకా టీడీపీనా? అనే చర్చ జోరుగా సాగుతోంది. నేడు ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో ఎన లేని ఉత్కంఠ నెలకొంది.

జోరుగా బెట్టింగ్

నంద్యాల ఉప ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు తావిస్తోంది. దీని వెనుక ప్రభుత్వ వ్యతిరేకత ఉందనే అభిప్రాయం ఉంది. కౌంటింగ్ ప్రక్రియ నేడు జరగనున్న నేపథ్యంలో ప్రజలు, పార్టీ నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో బెట్టింగ్ రాయుళ్లు తెరపైకి వచ్చారు. కాయ్ రాజా కాయ్ అంటూ పందేలకు సిద్ధమవుతున్నారు. విషయంపై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

గుడివాడ కేంద్రంగా రూ.కోట్లలో..

గుడివాడ కేంద్రంగా బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. టీడీపీ అభ్యర్థి విజయం సాధిస్తాడని ఓ వ్యక్తి ఒకటికి మూడు రెట్లు (ఉదాహరణకు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుస్తాడని రూ.20వేలు పందెం కాస్తే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి విజయం సాధిస్తే రూ.60వేలు ఇస్తారు. అదే టీడీపీ అభ్యర్థి గెలిస్తే ఆ రూ.20వేలు పోతాయి.) బెట్టింగ్ వేస్తున్నాడు. ఇలా రెండు రోజుల్లో రూ.20 కోట్లకుపైగా చేతులు మారినట్లు సమాచారం. ఒకటికి మూడు రెట్లు పందెం కాస్తుండటంతో మచిలీపట్నం, పెడన, నూజివీడు, తిరువూరు తదితర ప్రాంతాలవారు గుడివాడలో మకాం వేశారు. గుడివాడ మినహా ఇస్తే మిగిలిన ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయని బెట్టింగ్ నడుస్తోంది. రూ.1000కి రూ.10వేలు చొప్పున పందెం కాస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇంటెలిజెన్స్ వర్గాలతో ఆరా తీస్తూ ఆ మేరకు పందేలు కాస్తుండటం విశేషం. సందట్లో సడేమియా అన్నట్లు రాజకీయ నాయకులే కాకుండా ఉద్యోగులు, క్రికెట్ బుకీలు సైతం పందెంలో పాల్గొన్న తీరును చూస్తే నేటి ఫలితాలు ఎంత ఉత్కంఠకు గురిచేస్తాయో అర్థమవుతుంది.

కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల ప్రతినిధుల సమావేశం తీర్మానం



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు ఎటువంటి మినహాయింపు లేకుండా అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని బలిజ, తెలగ, ఒంటరి కులాల ప్రతినిధుల సమావేశం తీర్మానించింది. గవర్నర్‌పేటలోని స్వర్ణాప్యాలెస్ హోటల్‌లో కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. కాపులను బీసీల్లో చేరుస్తానని గత ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీపై సుదీర్ఘంగా చర్చించారు. విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలోనూ కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇందులో ఎటువంటి మినహాయింపులు అంగీకరించేదిలేదని తేల్చిచెప్పింది. భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణకు ఇమ్మడి సత్యనారాయణ కన్వీనర్‌గా, మల్లెమూడి కోటయ్య కో–కన్వీనర్‌గా అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఇమ్మడి సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్‌లే అంతిమ లక్ష్యంగా తమ కమిటీ పోరాడుతుందన్నారు. తమకు ఏ రాజకీయపార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. యువకులు, మహిళలు, వైద్యులు, వివిధ రంగాల్లో ప్రముఖులతో త్వరలో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల ప్రతినిధులు ఎస్పీ రాజు, ఎం.సర్వమంగళ, వి.ప్రసాద్, మండలి శేషగిరిరావు, కేవీవీ సత్యనారాయణ, కె.ఆంజనేయులు, కె.రామకృష్ణ, గాళ్ల వెంకటేశ్వరరావు, ఆల దుర్గారావు, కె.వెంకట్, జి.వెంకటేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, హరి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛనీర్ డ్రైవ్



స్వచ్ఛ రైల్‌నీర్‌లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

రైల్వేస్టేషన్ (విజయవాడ) : రైల్వే స్టేషన్‌లో ఏడీఆర్‌ఎం కె.వేణు గోపాలరావు ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛనీర్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. స్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలు, విశ్రాంతి మందిరాలు, తారాపేట టెర్మినల్‌లోని తాగునీటి పంపులను ఆయన తనిఖీ చేశారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో సీఈపీఆర్ సురేష్, సీనియర్ డీఈఎన్ వరుణ్‌బాబు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు చేరిన బాస్కెట్‌బాల్ టోర్నీ

విజయవాడ స్పోర్ట్స్ : కార్పొరేషన్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం జరిగిన రెండో ఆదిబాబు, అబ్దుల్ నజీర్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నీలో ఆంధ్ర లయోల, సీబీఏ (ఎ) జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌ల్లో పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ జట్టు 12–27 తేడాతో ఆంధ్ర లయోల, సీబీఏ (సి)పై 23–41 తేడాతో సీబీఏ (ఎ), వీఆర్ఎస్ ఇంజినీరింగ్ కళాశాలపై 24–37 తేడాతో నూజివీడు–2, నూజివీడు–1పై 28–43 తేడాతో ఆంధ్ర లయోల, సీబీఏ (బీ)పై 41–43 తేడాతో సీబీఏ (ఎ) జట్లు గెలుపొందాయి. సెమీస్‌లో ఆంధ్ర లయోల జట్టు 60–35 తేడాతో నూజివీడు–2పై, సీబీఏ (ఏ) జట్టు 42–41 తేడాతో సీబీఏ (బీ)పై నెగ్గి ఫైనల్‌కు చేరుకున్నాయి.

ఎయిడెడ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



మధురానగర్ (విజయవాడ సెంట్రల్) : ఇంటర్మీడియెట్ ఎయిడెడ్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు, నాన్‌టీచింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేయాలని ఇంటర్మీడియెట్ విద్య పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాధాకృష్ణమూర్తి, గుమ్మడి నారాయణరావు డిమాండ్ చేశారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఆదివారం సంఘ జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఇంటర్ విద్య బలోపేతం చేయడానికి తీసుకునే చర్యలపై చర్చించారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి తాము స్వచ్ఛందంగా సహకరిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల సిబ్బందికి ఇచ్చిన విధంగా ఎయిడెడ్ జూనియర్ కళాశాల, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో రిటైర్డ్ అధ్యాపకులు, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు హాఫ్‌డే లీవ్, ఎర్న్ లీవ్‌లకు ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలని, ఎయిడెడ్ సిబ్బందికి మెడికల్ రీయింబర్స్‌మెంట్, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ వర్తింపజేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జాన్‌రత్నం, పొన్నలూరి లక్ష్మణరావు, డి.ప్రకాష్ జిల్లా అధ్యక్షుడు ఎం.సంపూర్ణరావు, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజారావు పాల్గొన్నారు.

వైన్‌షాపు తొలగించే వరకు ఉద్యమం

- మహిళలపై వైన్‌షాప్ నిర్వాహకుల దౌర్జన్యం సిగ్గుచేటు
- భవానీపురంలో మహిళల ధర్నా



ధర్నా చేస్తున్న ఐద్వా, మహిళా సమాఖ్య, సీపీఎం, సీపీఐ నాయకులు

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన స్వాతి వైన్‌షాప్ తీసే వరకు ఉద్యమం ఆగదని మహిళా సంఘాల నాయకులు ఉద్ఘాటించారు. స్థానిక క్రాంబ్వేరోడ్డులోని స్వాతి వైన్స్‌ను తొలగించాలని, స్థానికులు, ఐద్వా నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మద్య వ్యతిరేక పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం వైన్‌షాప్ ముందు ధర్నా నిర్వహించారు. మహిళలను ఇక్కడికెందుకు వచ్చారంటూ స్వాతి వైన్‌షాప్ నిర్వాహకులు ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగటం గమనార్హం. గొడవ సద్దుమణిగిన తరువాత మహిళలు ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరసన తెలిపేందుకు వచ్చిన మహిళలపై షాపు యాజమాన్యం దౌర్జన్యం చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించటం సిగ్గుచేటన్నారు. మద్యం వ్యాపారాన్ని ఆదాయ వనరుగా చూస్తున్న చంద్రబాబు, ఇకపై తనపేరును మందుబాబుగా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. భవానీపురాన్ని బ్రాందీపురంగా మారుస్తున్నారని మండిపడ్డారు. మహిళలపై అక్రమంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. మహిళా సంక్షేమం కోరుకునే వారైతే ఇలాంటి వైన్‌షాప్‌లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు శ్రీదేవి, కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, ఐద్వా సిటీ కార్యదర్శి జి.పాలవల్లి, విక్రం లక్ష్మి, సీపీఎం నాయకులు ఎల్.మోహన్‌రావు, విజయభాస్కర్, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పి.దుర్గాంబ, సీపీఐ నాయకులు మాగం ఆత్మారాం, పూర్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు అజిత, జనసేన కార్యకర్త మద్దిల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



వ్యవసాయ విభాగంలో బండలాగుతున్న గిత్తలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రావెల, కమిటీ సభ్యులు

- నాలుగు పళ్ల విభాగంలో సత్తా చాటిన కృష్ణా జిల్లా దాలిపర్రు గిత్తలు
- ఆరు పళ్ల విభాగంలో ప్రథమ స్థానంలో గుంటూరు జిల్లా నవులూరు గిత్తలు

ప్రత్తిపాడు : ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. వందలాది మంది ప్రజల సమక్షంలో ఉత్సాహభరితంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి. కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు మూడు రోజులుగా జరుగుతుండగా, ఆదివారం ఉదయం ఆరుపళ్ల విభాగంలో, సాయంత్రం వ్యవసాయ విభాగంలో పోటీలు జరిగాయి. గుంటూరు, కృష్ణా, కర్నూలు, కడప, ప్రకాశం, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట, జిల్లాల నుంచి వచ్చిన 26 ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొన్నాయి.

విజేతలు వీరే..

నాలుగు పళ్ల విభాగం : శనివారం నాలుగు పళ్ల విభాగంలో విజేతలుగా నిలిచిన వారి వివరాలను కమిటీ సభ్యులు ఆదివారం ప్రకటించారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామానికి చెందిన బొందలపాటి కోటేశ్వరరావు గిత్తలు 4,405 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం శింగనామపల్లె గ్రామానికి చెందిన సదా ఆంజనేయులుగౌడ్ గిత్తలు 4,229 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టికుంట భార్గవ చౌదరి గిత్తలు 4,114 అడుగులు లాగి తృతీయ స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. కడప జిల్లా రాజుపాలెం మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన మార్లెళ్ల మోక్షారెడ్డి గిత్తలు 4,104 అడుగులు లాగి నాల్గవ స్థానం, కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ గిత్తలు 4,015 అడుగులు లాగి ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

ఆరుపళ్ల విభాగంలో..

ఆదివారం జరిగిన ఆరుపళ్ల విభాగంలో వివిధ జిల్లాలకు చెందిన పదకొండు జతల గిత్తలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు గిత్తలు 4,059 అడుగులు లాగి ప్రథమ స్థానం, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ గ్రామానికి చెందిన సుంకి సురేందర్‌రెడ్డి (డీఎస్పీ) గిత్తలు 3,968 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన మేకా కృష్ణమోహన్ (ఒక గిత్త), కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన వేమూరి మౌర్యచంద్ర (ఒక గిత్త)ల జోడి 3,440 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా పర్చూరు మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన చింతలపూడి రామారావుకి చెందిన గిత్తలు 3,372 అడుగుల లాగి నాల్గవ స్థానం, గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం పెట్రువారిపాలెం గ్రామానికి చెందిన మోజాల వెంకటదుర్గారావు గిత్తలు 3,300 అడుగులు లాగి ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

బహుమతుల ప్రదానం

శుక్రవారం జరిగిన రెండు పళ్ల విభాగంలో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం ఎమ్మెల్యే రావెల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు భాగ్యారావు, కమిటీ సభ్యులు, నిమ్మగడ్డ వారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కాకాని సురేష్, పమిడి అంజయ్యచౌదరి, టీడీపీ మండలాధ్యక్షుడు గింజుపల్లి శివరాంప్రసాద్, గింజుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు 108 స్వర్ణ పుష్పాలు



ఆలయ ఏఈవో ఆనంద్‌కుమార్‌కు స్వర్ణ పుష్పాలను అందజేస్తున్న దాతలు (ఇన్‌సెట్‌లో) స్వర్ణ పుష్పాలు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు కర్నూలు జిల్లా బేతంచర్లకు చెందిన దంపతులు 108 స్వర్ణ పుష్పాలను విరాళంగా అందజేశారు. అమ్మవారి దర్శనానికి ఆదివారం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన గుండా వెంకటరమణ దంపతులు ఆలయ ఏఈవో ఆనంద్‌కుమార్‌ను కలిసి స్వర్ణ పుష్పాలను అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

దుర్గమ్మ సేవలో మంత్రి పరిటాల సునీత



పరిటాల సునీతకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : రాష్ట్ర మంత్రి పరిటాల సునీత ఆదివారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అక్టోబర్ 1న తన కుమారుడు శ్రీరామ్ వివాహం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి పరిటాల సునీత అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రి పరిటాల సునీతకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

సామాజిక న్యాయ సాధనకు కొత్త రాజకీయ పార్టీ

ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్



మాట్లాడుతున్న ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్) : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపుతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ వెల్లడించారు. నక్కల రోడ్డులోని హోటల్ అజంతాలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి వెనుకబడిన వారు ప్రజాప్రతినిధులు అయ్యేలా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి మాట్లాడుతూ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో త్వరలో కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు చెప్పారు. సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామాచార్యులు, మహిళా అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి, యూత్ రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన చవితి ఉత్సవాలు



పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ అర్చకులు, ట్రస్టు బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం ఉదయం దేవస్థాన యాగశాలలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శంకర శాండిల్య, ట్రస్టు బోర్డు సభ్యులు కె.సూర్యలత, ఐ.పెంచలయ్య, సీహెచ్ సాంబసుశీల తదితరులు పాల్గొన్నారు.

మహాకాయ.. వరప్రదాయ



ప్రసన్నవదనంతో గణపతి



గణనాధుడి దర్శనానికి బారులుతీరిన భక్తులు

వేడుకగా ప్రత్యేక పూజలు

పోటెత్తిన భక్తులు

విజయవాడ కల్చరల్ : జింఖానా మైదానంలో డూండీ గణేష్ సేవా సమితి నిర్మించిన 72 అడుగుల భారీ వినాయకుడి విగ్రహానికి ఆదివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. గణనాధుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 8 గంటలకు పరాశరం పట్టాభిరామాచార్యులు నిర్వహణలో ఆదిత్యాది నవగ్రహ హోమం జరిగింది. కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి అధ్యక్షుడు గడ్డం బాలవెంకట రవికుమార్, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం

భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. జింఖానా మైదానంలోకి పాదచారులను మాత్రమే అనుమతించారు. దీంతో పలుమార్లు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు

సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భారతీ రాఘవ నృత్య కేంద్రం నిర్వాహకురాలు అపర్ణ ప్రసాద్ నిర్వహణలో 40 మందికి పైగా చిన్నారులు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శి శింగంశెట్టి పెదబ్రహ్మం మాట్లాడుతూ 11 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, కళాకారులు తమ పేర్లను వేదిక వద్ద ఒక రోజు ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ వేదిక మీద సంగీతం, నాట్యం, లలిత గీతాలు, భక్తి గీతాలకు అవకాశం ఇస్తామని తెలిపారు. కళాకారులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందించారు.

రాయితీ రుణం..

అర్హులకు పంగనామం!

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపుల్లో అర్హులకు అందని వ్యక్తిగత రుణాలు
- రుణాల మంజూరులో మితిమీరిన రాజకీయ జోక్యం
- సహకరించని బ్యాంకర్లు
- లక్ష్యం చేరువకాకున్నా పట్టించుకోని అధికారులు
- కాగితాల్లోనే యూనిట్లు



ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కార్యాలయం

సాక్షి, అమరావతి బ్యూరో : యువత స్వయం సమృద్ధి కాగితాల్లోనే కనిపిస్తోందన్న విమర్శ సర్వత్రా వినిపిస్తోంది. కృష్ణా జిల్లాలో 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా 20,473 యూనిట్ల మంజూరుకు రాయితీ రుణాలను అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే 16,400 మందికి మాత్రమే రుణాలు మంజూరయ్యాయి. అందులో 12 వేల మంది మాత్రమే యూనిట్లు నెలకొల్పినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 4 వేలకుపైగా యూనిట్లు ఇంకా నెలకొల్పలేదని, బ్యాంకులు సహకరించనందువల్లే యూనిట్లు ప్రారంభం కావటం లేదన్నది అధికారుల వాదన. కానీ బ్యాంకులకు రాయితీ సొమ్ము అందనందువల్లే రుణం మంజూరు చేయటం లేదన్నది బ్యాంకర్లు చెబుతున్నారు.

పెరిగిన రాజకీయ జోక్యం..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల్లో రాయితీ రుణాలకు ఎంపికలో పారదర్శకత లోపించిందని ఆరోపణలు గుప్పుమన్నాయి. అధికార పార్టీ నేతల మితిమీరిన జోక్యం, వారి కనుసన్నల్లో లబ్ధిదారుల ఎంపిక చేస్తుండడంతో అనర్హులకే రాయితీ రుణాలు అందుతున్నాయి. దీనికి తోడు పచ్చ నేతల్లో కొందరు దళారుల అవతారమెత్తి రాయితీ రుణానికి సొమ్ము వసూళ్లు చేశారన్న ఆరోపణలున్నాయి.

బ్యాంకుల కొర్రీ

అర్హులైన అభ్యర్థులకు కూడా బ్యాంకులు సవాలక్ష కొర్రీలు పెడుతూ లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాయి. రుణం మంజూరులో స్థిరాస్తి విలువతో పాటు జామీన్ తప్పని సరని మెలిక పెడుతుండడంతో పేద వర్గాలు రాయితీ రుణాలు పొందలేకపోతున్నారు. కానీ బ్యాంకుల వాదన మరోలా ఉంది. రాయితీ నగదు లబ్ధిదారుల ఖాతాల్లో పడనందువల్లే ఆలస్యం అవుతోందని చెబుతున్నారు.

కాగితాల్లోనే యూనిట్లు..

రాయితీ రుణాలు పొందిన వారిలో కొందరు స్వయం ఉపాధి యూనిట్లు పెట్టడం లేదు. లబ్ధిదారుడు అధికారుతో కుమ్మక్కై నకిలీ కొటేషన్లు చూపించి రుణం తీసుకుంటున్నారు. ఉదాహరణకు గేదెల పెంపకం యూనిట్‌కు ఇతర ప్రాంతాలకు చెందిన గేదెలు కొనుగోలు చేయాలి. కానీ లబ్ధిదారుడు గేదెలు కొనుగోలు చేసినట్లు హంగామా సృష్టించి సర్టిఫికెట్ పొంది రుణం తీసుకుంటున్నారు. అందులో ఎవరి వాటాలు వారికి పోతున్నాయి. ఇలా యూనిట్లు కాగితాల్లోనే కనిపిస్తున్నాయి.

పెండింగ్‌లో 4 వేల యునిట్లు

వివిధ కార్పొరేషన్ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన రుణాలు ఇంకా నాలుగు వేల మంది లబ్ధిదారులకు అందలేదని అధికారులే చెబుతున్నారు. మళ్లీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణాలకు దరఖాస్తులు తీసుకుంటున్నా గత ఏడాది రుణాలు అందకపోవటంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సివస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయమై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్‌వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకర్ల సహకారం లేనందువల్లే రుణాలు అందటం లేదని చెప్పారు. రాయితీ నిధులు సకాలంలో మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

2016–17కు రాయితీ రుణాల వివరాలు

లక్ష్యం	మంజూరు	
ఎస్సీ కార్పొరేషన్	4,597	3,320
ఎస్టీ కార్పొరేషన్	331	308
బీసీ కార్పొరేషన్	6,682	5,800
మైనార్టీ కార్పొరేషన్	1,125	1,046
కాపు కార్పొరేషన్	5,154	6,766

అధికార పార్టీ నేతలు అనుమతిస్తేనే రుణం



ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలు గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు అనుమతిస్తేనే మంజూరవుతున్నాయి. అర్హులైన వారు అర్జీలు దాఖలు చేసినా నిరాశే మిగులుతుంది. ప్రతి మండలంలో రుణాల కోసం అర్జీలు దాఖలు చేసి మంజూరు కాక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు.

– పత్తిపాటి జయరామారావు, నందిగామ

బ్యాంకులు రుణం ఇస్తామన్నా జన్మభూమి కమిటీ కొర్రీ



రాయితీ రుణం కోసం దరఖాస్తు చేసుకున్నా. బ్యాంకు మేనేజర్ రుణం ఇచ్చేందుకు ఒప్పుకున్నారు.అంతా సవ్యంగా జరుగుతున్న సమయంలో జన్మభూమి కమిటీ మాత్రం అభ్యంతరం చెప్పారు. అధికార పార్టీకి గతంలో ఓటు వేయలేదని సాకు చూపి రుణ మంజూరును ఆపించేశారు.

– శ్రీనివాసరావు, పునాదిపాడు, కంకిపాడు

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

ఉత్సాహంగా 'సిద్ధార్థ' వాకర్స్ 23వ వార్షికోత్సవం



ఉపకార వేతనాలు అందిస్తున్న సీఎల్ వెంకట్రావ్

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : వివిధ స్వచ్ఛంద సంస్థలతో నడక సంఘాలు (వాకర్స్ సంఘాలు) పోటీ పడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని స్వచ్ఛ ఆంధ్రమిషన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సీఎల్ వెంకట్రావ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో సిద్ధార్థ వాకర్స్ క్లబ్ 23వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి వెంకట్రావ్ ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మనిషికి వ్యాయామం చేసే సమయం లేకుండా చాలా బిజీగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉదయం వేళ నడకతో పాటుగా మితాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. వాకర్స్ సంఘం అంతర్జాతీయ అధ్యక్షుడు సి.సీతారామయ్య మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం విశాఖపట్నంలో ఈ వాకర్స్ సంఘాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. తెలుగు భాష ప్రాముఖ్యత–ఔనత్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. మూగ, చెవిటి, అంధ విద్యార్థులకు, గత ఏడాది కార్పొరేషన్ పాఠశాలలో 10వ తరగతి చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు నిర్వాహకులు ఉపకార వేతనాలను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు లింగం నారాయణరావు, కార్యదర్శి కె.జనార్దన రావు, ఎం.మల్లికార్జునరావు, ఏఎస్ఆర్ స్వామి, ఏవీ సీతామహాలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి ప్రాజెక్టు పనుల్లో డొల్లతనం

- పిల్లర్లతో సహా కుప్పకూలిన ప్రహరీ
- ప్రాజెక్టు నిర్మాణాలపై అనుమానాలు



ప్రహరీ కూలింది ఇక్కడే..

రెడ్డిగూడెం (మైలవరం) : చింతలపూడి ఎత్తిపోతల పథకం పైలాన్ ప్రాజెక్టు పనుల్లో నాశిరకం మెటీరియల్‌ను వినియోగించడంతో పైలాన్ నిర్మాణ ప్రాంతంలోని ప్రహరీ కుప్పకూలింది. దీంతో నవయుగ, ఆర్‌వీఆర్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో డొల్లతనం బయటపడింది. ఇటీవల మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు అద్భుతంగా సాగుతున్నాయని కితాబిచ్చారు. అయితే ప్రహరీ కుప్పకూలి ఇక్కడ పనులు ఎంత అద్భుతంగా జరుగుతున్నాయో వెల్లడిచేశాయి.

ప్రాజెక్టు నిర్మాణ పనులపై అనుమానాలు

2 లక్షల ఎకరాలపైబడి 6 నియోజకవర్గ రైతాంగానికి ఉపయోగపడేందుకు సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చింతలపూడి ఎత్తిపోతల నిర్మాణ పనుల నాణ్యతపై ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం కలగడం లేదు. పైలాన్ నిర్మాణ పనుల్లోని ప్రహరీ పిల్లర్లతో సహా పడిపోవడంతో ప్రాజెక్టు పనులు కూడా అదే తరహాలో జరుగుతున్నాయనే అనుమానాలు రేపుతున్నాయి. ఈ విషయమై ఎస్ఎస్‌పీ ఈఈ అర్జునరావును 'సాక్షి' వివరణ కోరగా నిర్మాణ పనుల్లో ఉన్న పొక్లెయిన్ ప్రహరీకి తగలడంతో పడిపోయిందని తెలపడం కొసమెరుపు.

1న అండర్‌-14, 17 ఎస్‌జీఎఫ్ జట్ల ఎంపిక



ఎంపికైన రైఫిల్ షూటింగ్ జట్టు

విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా అండర్–14, 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1వ తేదీ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో హ్యాండ్‌బాల్, త్రోబాల్, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపికకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శి కె.శకుంతలాదేవి తెలిపారు. 2న మున్సిపల్ స్టేడియంలో టెన్నిస్ జట్లు ఎంపిక ఉంటుంది. ఆసక్తిగల బాలబాలికలు హాజరుకావాలని కోరారు.

రైఫిల్ షూటింగ్ జట్టు ఎంపిక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోకరాజు గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన అండర్–14, 17 బాల బాలికల రైఫిల్ షూటింగ్ జట్లను ఎంపిక చేశారు. అండర్–14 జట్టు వైఎస్సార్ జిల్లా కడప, అండర్–17 జట్టు అనంతరంలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటుందని ఫెడరేషన్ కార్యదర్శి శకుంతలాదేవి వెల్లడించారు.

నేత్రపర్వంగా శోభాయాత్ర



మహావీర్ రజిత ఉత్సవమూర్తి



శోభాయాత్రలో పాల్గొన్న జైన్ మహిళలు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : జైనుల పర్వదినమైన పర్యూషన్ వేడుకల సందర్భంగా ఆదివారం శోభాయాత్ర (రథయాత్ర)ను నేత్రపర్వంగా నిర్వహించారు. సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర సాగింది. కెనాల్‌రోడ్డు మఠం వీధిలో ఉన్న జైన్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో వందలాదిగా జైనులు పాల్గొన్నారు. రజిత పల్లకిలో మహావీరుడి విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకూ పర్యూషన్ పర్వదినాలు కొనసాగాయి. జైన్ సాధ్వి జయషప్రభశ్రీజీ ఆధ్వర్యంలో ఈ ఏడాది జైనులు పర్యూషన్ ఉపవాస దీక్షల్లో పాల్గొన్నారు. పర్యూషన్ పర్వదినాలు ముగిసిన తరువాత ఈ శోభాయాత్రను నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. మఠం వీధి నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గద్ద బొమ్మ సెంటర్, కెనాల్ రోడ్డు మీదుగా ఆలయానికి చేరుకుంది. కార్యక్రమంలో అధ్యక్షుడు మోహన్‌లాల్‌గోలేచా,ఉపాధ్యక్షులు ప్రవీణ్ జైన్, కైలాష్‌జైన్, కార్యదర్శి పన్నాలాల్‌జైన్, సహాయ కార్యదర్శి రమనలాల్‌జైన్, కోశాధికారి మోహన్‌లాల్‌జైన్, సహ కోశాధికారి ప్రవీణ్‌జైన్, వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి మనోజ్ కొఠారిజైన్ తదితరులు పాల్గొన్నారు.


ఎ.శ్రీనందిని, మాచవరం, విజయవాడ


హర్ష, చిల్లకల్లు, జగ్గయ్యపేట


వి.ధనుష్, తిరువూరు


దుర్గారావు, విజయవాడ


జి.పృథ్వీ, జగ్గయ్యపేట


వంశీ మణికంఠ, విద్యాధరపురం


వి.లతశ్రీ, జగ్గయ్యపేట


చరిత, యనమల కుదురు




ఎం.రమేశ్, కైకలూరు




ఎ.అఖిల్, కృష్ణలంక, విజయవాడ

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9705004927కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.




ఎం.అనిల్‌కుమార్, గొల్లపూడి



మాధవి, పెనుగంచిప్రోలు



ఎం.జయరామ్, నూజివీడు



వెంకట సత్యనారాయణ, గన్నవరం



ఎం.దుర్గారావు, నున్న



టి.దినేష్, గంపలగూడెం



వినాయకచవితిని పురస్కరించుకుని 'ఈ-సిటీ' ఆధ్వర్యంలో 'సాక్షి' తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ తలపెట్టిన మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆహ్వానించారు. 'సాక్షి' వాట్సప్‌కు విరివిగా ఫొటోలు పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినాయకచవితి నాడు మట్టి విగ్రహానికి పూజలుచేసి వాటితోనే సెల్ఫీలు దిగి పంపారు. పర్యావరణం ప్రగతికి మార్గమంటూ 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.. - సాక్షి, విజయవాడ



బాలకృష్ణ, విజయవాడ



ఎస్.దుర్గాశరణ్య, గన్నవరం



ఎస్.మౌనిక, కానూరు



వి.సాహితి, పటమట, విజయవాడ




జస్వంతి, పటమటలంక





డి.రమాదేవి, విజయవాడ



గోవర్ధన్, మండవల్లి, కైకలూరు



ధీరజ్ నాయక్, విజయవాడ



వైఎల్ఎన్ వేణుగోపాల్, సత్యనారాయణపురం, విజయవాడ



గౌతమ్, మక్కపేట, జగ్గయ్యపేట

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పీఎఫ్‌తో జీవితానికి భద్రత

కార్మిక శాఖ జిల్లా అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్



మాట్లాడుతున్న కార్మిక శాఖ జిల్లా అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్

మంగళగిరి : పీఎఫ్‌తో కార్మిక కుటుంబాల జీవితాలకు భద్రత ఉంటుందని జిల్లా కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని చిల్లపల్లి నాగేశ్వరరావు కల్యాణ మండపంలో ఆదివారం కార్మికులకు పీఎఫ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పీఎఫ్ చెల్లించడం వలన సర్వీసు ఆరేళ్లు దాటితే హౌసింగ్, హెల్త్ లోన్లు పొందవచ్చని చెప్పారు. వరుసగా పదేళ్లు పీఎఫ్ చెల్లిస్తే అదే కార్మికుడికి 58 ఏళ్లు దాటాక నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ అందుతుందని తెలిపారు. అలాగే, ప్రమాదవశాత్తూ విధులలో ఉన్నప్పుడు చనిపోతే రూ.6.50 లక్షల వరకు కుటుంబానికి ఇన్సూరెన్స్ కింద అందుతుందన్నారు. యాజమాన్యాలు ప్రతి కార్మికుడి తరపున తప్పనిసరిగా పీఎఫ్ చెల్లించాలని ఆయన సూచించారు. లేదంటే తమ దృష్టికి తీసుకువస్తే యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు పీఎఫ్ చెల్లించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై ఆసుపత్రి నర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు ఏటుకూరు గంగాధరరావు, ఈపీఎఫ్ రాష్ట్ర యూనియన్ నాయకులు కె. నాగరాజు, నర్సింగ్ యూనియన్ కార్యదర్శి మాధవి, యూనియన్ నాయకురాళ్ళు వరలక్ష్మి, మల్లేశ్వరి, విజయకుమారి, శాంతకుమారి, రాణి, ఎంపీటీసీ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లయోలాలో ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



సీనియర్స్ విభాగం విజేత జట్టుతో అతిథులు

గుంటూరు రూరల్: క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని కృష్ణా జిల్లాకు చెందిన వాలీబాల్ ఇంటర్నేషనల్ చీఫ్ రిఫరీ డానియెల్ అన్నారు. రెండు రోజులుగా నల్లపాడు లయోలా పాఠశాలలో జరుగుతున్న ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల ఐసీఎస్ఈ, ఐఎస్ఈ పాఠశాలల రాష్ట్రస్థాయి 26వ వాలీబాల్ పోటీల ముగింపు వేడుకలో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లయోలా పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆంథోని మాట్లాడుతూ ఐసీఎస్ఈ, ఐఎస్ఈ పోటీలను నాలుగు సంవత్సరాలుగా తమ పాఠశాలలో నిర్వహించడం గర్వకారణమన్నారు. పీఈటీలను అభినందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజర్ సాయికిషోర్, అర్జున అవార్డు గ్రహీత సింగారావు, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆండ్రూస్, లయోలా తెలుగు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ ఫాదర్ సునీల్ పాల్గొన్నారు.

విజేతలు వీరే..

చివరి రోజు జరిగిన ఫైనల్స్‌లో సీనియర్స్ విభాగంలో నూజివీడు ఎస్డీఏ హయ్యర్ సెకండరీ స్కూలు, రాజమండ్రికి చెందిన ఫ్యూచర్ కిడ్స్ పబ్లిక్ స్కూల్ జట్లు తలపడ్డాయి. 19 పాయింట్ల అధిక్యతతో నూజివీడు జట్టు విజయం సాధించింది. జూనియర్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన మలక్‌పేట సెయింట్ జోసఫ్ స్కూల్, హైదరాబాద్ సెయింట్ ఆన్స్ స్కూలు జట్లు తలపడి 9 పాయింట్ల ఆధిక్యతతో మలక్‌పేట జట్టు విజయం సాధించింది. విజేతలకు ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో స్టేడియంలో బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

చేపలవేటకు తాత్కాలిక విరామం

- సముద్రంలో దొరకని మత్స్య సంపద
- పెరిగిన డీజిల్ ధరలతో మరింత భారం
- గిట్టుబాటుకాక బోట్లన్నీ హార్బర్‌లోనే..



గిలకలదిండి హార్బర్‌లో నిలిచిన బోట్లు

మచిలీపట్నం : సముద్రంలో చేపలవేటకు గడ్డు కాలం దాపురించింది. ఈ ఏడాది జూన్ 15వ తేదీ నుంచి చేపలవేట నిషేధం గడువు పూర్తయింది. అయితే అప్పటి నుంచి పూర్తిస్థాయిలో వేట కొనసాగని స్థితి నెలకొంది. గిలకలదిండి హార్బర్ నుంచి నెలకు 80 వేల టన్నుల మత్స్య సంపద ఎగుమతి అవుతుంది. ఇక్కడి నుంచి 88కు పైగా సోనాబోట్లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 950కు పైగా ఫైబర్‌బోట్లు సముద్రంలో చేపలవేటను కొనసాగిస్తూ ఉంటాయి. వివిధ ప్రాంతాల్లో లభ్యమైన మత్స్యసంపదను గిలకలదిండి హార్బర్ నుంచి ఎగుమతి చేస్తుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఫైస్టార్ హోటళ్లకు ఇక్కడి నుంచే మత్స్యసంపద ఎగుమతి అవుతుంది. గత రెండున్నర నెలలుగా సముద్రంలో మత్స్యసంపద దొరక్కపోవటంతో 20 శాతం బోట్లు కూడా చేపల వేటకు వెళ్లడం లేదు.

ఖర్చులు రావడం లేదు

గిలకలదిండి హార్బర్ నుంచి 88 సోనా బోట్లు చేపల వేటకు వెళతాయి. ఒక బోటు వేటకు వెళితే కనీసం వారం రోజుల పాటు సముద్రంలో చేపలవేట చేస్తారు. బోటు హార్బర్ నుంచి బయలుదేరి మళ్లీ తిరిగి వచ్చే సరికి రూ.1.20 లక్షల మేర ఖర్చు అవుతున్నట్లు బోటు యజమానులు చెబుతున్నారు. సముద్రంలో రొయ్యలు, చేపలు సంవృద్ధిగా లభ్యం కాకపోవడంతో ఒక బోటు చేపల వేటకు వెళ్లి వస్తే రూ.25 నుంచి రూ.50 వేల వరకు నష్టం వస్తోందని బోటు అసోసియేషన్ అధ్యక్షుడు మోకా రవి 'సాక్షి'కి తెలిపారు. ఈ రెండున్నర నెలల వ్యవధిలో ఒకసారి వచ్చిన నష్టాన్ని మరోసారి భర్తీ చేసుకోవచ్చనే ఉద్దేశంతో బోట్లు చేపలవేటకు వెళితే మళ్లీ నష్టమే వాటిల్లితోందని, దీంతో కోలుకోలేకపోతున్నామని ఆయన ఆం దోళన వ్యక్తంచేశారు. ఒక బోటు వారం రోజుల పాటు సముద్రంలో చేపల వేటకు వెళ్లివస్తే 1700 లీటర్ల డీజిల్ ఖర్చు అవుతుందని, లీటర్ డీజిల్‌కు రూ.65 వెచ్చించాల్సి రావటంతో బోటు యజ మానులకు ఏమీ మిగలటం లేదని వివరించారు. బోటులో పనిచేసే కళాసీలకు ఇచ్చే వేతనం, వారి ఖర్చులు, బోటు నిర్వహణ తదితరాలన్నీ కలుపుకొంటే అప్పులే మిగులుతున్నాయని పలువురు బోటు యజమానులు చెబుతున్నారు. డీజిల్‌కు ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయాల్సి ఉన్నా ఇవ్వడం లేదని బోటు యజమానులు వాపోతున్నారు.

పనులు లేక సతమతం

గిలకలదిండి హార్బర్ నుంచి వెళ్లే బోట్లలో స్థానికులతో పాటు తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ, శ్రీకాకుళం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు చేపల వేటకు వెళ్తూ ఉంటారు. ఒక్కొక్క బోటుకు కనీసంగా ఎనిమిది మంది ఉంటారు. సక్రమంగా సముద్ర సంపద చిక్కితే రవాణా, ప్యాకింగ్ తదతర పనులు చేసేందుకు రెండు నుంచి మూడువేల మంది ఇక్కడ పని చేస్తుంటారు. బోట్లు చేపల వేటకు వెళ్లకపోవటంతో వీరందరి పైనా ఈ ప్రభావం పడింది. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సముద్రంలో చేపలవేట నిషేధం విధించిన సమయంలో జిల్లాలో 6,602 మంది మత్స్యకారులకు రూ.2.64 కోట్లు జీవన భృతిగా అందజేయాల్సి ఉంది. వీరిలో 3950 మందికి మాత్రమే జీవన భృతిని అందజేశారు. మిగిలిన వారికి భృతి ఇవ్వడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారు. బ్యాంకు ఖాతా నంబర్లలో తప్పులు ఉన్నాయని, ఆధార్ నంబర్లు సరిగా లేవని రకరకాల కారణాలు చూపి జీవనభృతి మొత్తాన్ని ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు.

అభివృద్ధి పనుల్లో లక్ష్యాలు పూర్తిచేయాలి : కలెక్టర్


జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన లక్ష్యాలను పూర్తిచేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణం, వ్యవసాయ శాఖ అధికారులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణం వేగవంతం చేయాలని, తాను రోజూ ప్రగతిని సమీక్షిస్తానని తెలిపారు. జిల్లాలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, గ్రామీణ గృహనిర్మాణ పథకం, అర్బన్ గృహనిర్మాణ పథకం కింద 2016–17, 2017–2018 సంవత్సరాలకు సంబంధించి నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల జాబితా ప్రకారం ఇళ్లు మంజూరయ్యాక పని ప్రారంభించని వారికి అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో ఉన్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సాగునీరు సరిపడా ఉన్నందున లక్ష్యాలను అనుగుణంగా వరినాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే కాలువల ద్వారా శివారు భూముల సాగు నీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇ–క్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ శరత్‌బాబు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

30న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం నగరంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 30 తేదీ ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ పి.వి.రమేష్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎజిస్ లిమిటెడ్ కంపెనీలో 90 కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయడానికి ఆ కంపెనీ ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూ చేస్తారని పేర్కొన్నారు. 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసి కంప్యూటర్ డేటా ఎంట్రీ టైపు చేయడంతో పాటుగా ఇంగ్లిషు, తెలుగు భాషల్లో మాట్లాడటం, చదవడం వచ్చిన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ మేళాలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు 30 తేదీ లోపు నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని, వారి మొబైల్‌కు వచ్చే ఎన్‌సీఎస్ ఐడీ నంబరుతో పాటుగా బయోడేటా, అర్హత సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డుతో మేళాకు హాజరు కావాలని సూచించారు.

సీపీఓలుగా 25 మంది యువకులు ఎంపిక

జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి



కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్లు (సీపీఓ)గా 25 మంది యువకులను ఎంపిక చేసినట్లు ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు. ఈ 25 మంది సీపీఓల సేవలను వినాయకచవితి నిమజ్జనాలకు వినియోగించుకుంటామని పేర్కొన్నారు. తన కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ విధానం రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉందని తెలిపారు. దీనిని వినాయకచవితి నిమజ్జన సమయంలో ప్రవేశపెట్టి ప్రజలు, పోలీసుల భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ విధానాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ విధానం ద్వారా పోలీసు విధుల్లో కొంత భాగం ప్రజల నుంచి సేవల రూపంలో తీసుకోవడాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీపీఓల ద్వారా స్థానికంగా అధనపు సమాచారాన్ని సేకరించే ప్రయత్నంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పోలీసుశాఖ ప్రజలతో మమేకం అయ్యేందుకు ఇదో మంచి అవకాశంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే చర్యలు తప్పక విజయవంతం అవుతాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బామ్‌సెఫ్ రాష్ట్రసదస్సు జయప్రదానికి వినతి

అవనిగడ్డ : విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్న బ్యాక్‌వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బామ్‌సెఫ్) 20వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు నరేష్ కోరారు. స్థానిక మాలమహానాడు కార్యాలయంలో సదస్సు పోస్టర్లను నాయకులు ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఫైనాన్స్ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ జి.ఎస్.ఆర్.కె.విజయకుమార్, బామ్‌సెఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎల్.జె.కన్వేకర్, డైరెక్టర్ ఆఫ్ జనరల్ షిప్పింగ్ చీఫ్ సర్వేయర్ బి.రత్నశేఖర్ పాల్గొంటారని తెలిపారు. మాలమహానాడు జిల్లా కార్యదర్శి దోవా గోవర్ధన్, గరికముక్కు నాగేశ్వరరావు, కుంపటి అశోక్ చక్రవర్తి, మెరుగుపల అశోక్, గొరుముచ్చు రవి పాల్గొన్నారు.

మునిసిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రంగారావు

విజయవాడ సెంట్రల్ : కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల (జోన్–2) మునిసిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయవాడ నగరపాలక సంస్థ డీఈఈ టి.రంగారావు ఎన్నికయ్యారు. నగరంలోని ఓ హోటల్‌లో అసోసియేషన్ ఆదివారం సమావేశమైంది. ఈ సందర్భంగా నూతన కమిటీ నియామకం జరిగింది. సెక్రటరీగా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడిగా జె.ఫణిశ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా కె.వి.సాయిప్రసాద్, కోశాధికారిగా కె.కోటేశ్వరరావు, సభ్యులుగా వి.పద్మాకరప్రసాద్, కె.రాజకుమార్, పి.సూర్యకుమారి, డి.లక్ష్మీ నారాయణ, రామకిషోర్, అబ్దుల్ రహీం, బి.హెచ్.సుబ్బారావు ఎన్నికయ్యారు.

నేటి నుంచి చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు

- యూకే వైద్యులతో ఆంధ్ర హార్ట్ అండ్ బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వాహణ
- 14 రోజుల పాటు ప్రత్యేక శిబిరం
- 30 మంది చిన్నారులకు ఆపరేషన్లు చేయనున్న వైద్యులు



మాట్లాడుతున్న డాక్టర్ పి.వి.రామారావు, చిత్రంలో పిడియాట్రిక్ కార్డియాలజిస్టులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ బ్రాంకో మిమిక్, డాక్టర్ జులియా, డాక్టర్ జోహా

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : అత్యంత క్లిష్టతరమైన గుండెలోపాలతో బాధపడుతున్న చిన్నారులకు యూకే వైద్యుల బృందం ఉచితంగా శస్త్రచికిత్స చేయనుంది. విజయవాడలోని ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం నుంచి 14 రోజుల పాటు నిర్వహించే ఈ క్యాంప్‌లో 30 మంది చిన్నారులకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆంధ్రా హాస్పిటల్ పిడియాట్రిక్ చీఫ్ డాక్టర్ పి.వి.రామారావు తెలిపారు. మహాత్మాగాంధీ రోడ్డులోని హోటల్ డీవీ మానర్‌లో యూకే వైద్యుల బృందంతో కలిసి ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇంగ్లాండులోని హీలింగ్ లిటిల్ హార్ట్స్, యూకే చారిటీ సహకారంతో పిల్లలకు ఉచిత గుండెశస్త్ర చికిత్స నిర్వహించేందుకు ఏడుగురు పిల్లల గుండె జబ్బుల వైద్య నిపుణుల బృందం విజయవాడ వచ్చిందన్నారు. ఈ బృందంలో పిడియాట్రిక్ కార్డియాలజిస్టులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ బ్రాంకో మిమిక్, డాక్టర్ జులియా, డాక్టర్ జోహా ఉన్నారని తెలిపారు. ఈ వైద్య బృందం క్లిష్టమైన సమస్యలతో కూడుకున్న గుండె జబ్బులు ఉన్న చిన్నారులకు శస్త్ర చికిత్స చేస్తుందని పేర్కొన్నారు. కొందరు చిన్నారులకు గుండెలో రంధ్రాలు, మరి కొందరికి ఊపిరితిత్తుల్లోని రక్తనాళాల్లో ఎక్కువ వత్తిడి ఉంటుందని, ఇంకొందరి చిన్నారులకు మూడు, నాలుగు రకాల గుండె సమస్యలు ఉంటాయని వివరించారు. అలాంటి వారిని ఎంపిక చేసి ఆపరేషన్లు చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో ఇప్పటి వరకూ యూకే వైద్యులు ఆరుసార్లు శిబిరాలు నిర్వహించి 164 మందికి వందశాతం సక్సెస్‌రేటుతో ఉచితంగా శస్త్ర చికిత్స చేశారని డాక్టర్ పి.వి.రామారావు తెలిపారు. యూకేకు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణుడు డాక్టర్ విక్రమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పిల్లలకు గుండె సమస్యలు ఎక్కువుగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి పిల్లలకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు చేయాలనే ఉద్దేశంతో ప్రతి మూడు నెలలకు ఓసారి ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరింత మందికి ఆపరేషన్లు చేస్తామన్నారు. సమావేశంలో ఇంగ్లాండుకు చెందిన వైద్యుల బృందం పాల్గొంది.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నొరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
   1) గంగా 2) కృష్ణా
   3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
   1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
   2) తమిళనాడుకు తూర్పు వైపు
   3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
   4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జలమార్గం ఏది?
   1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
   3) కోకస్ జలమార్గం
   4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) అండమాన్ 2) నికోబార్
   3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
   1) ఎలిఫెంటా 2) నికోబార్
   3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
   1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
   2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
   3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
   4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
   1) భారత్, పాకిస్తాన్
   2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
   4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
   1) నర్మద 2) తపతి
   3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1) పైకారా జలపాతం – కావేరి నది
   2) కుంతాల జలపాతం – కడెం నది
   3) డుడుమా జలపాతం – వంశధార నది
   4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
   1) మహానది 2) కావేరి
   3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   జలపాతం నదులు
   i) జోగ్ a) సువర్ణరేఖ
   ii) యెన్నా b) కావేరి
   iii) శివసముద్రం c) కృష్ణా
   iv) హుంద్రు d) శరావతి
   1) i-d, ii-a, iii-b, iv-c
   2) i-d, ii-c, iii-b, iv-a
   3) i-d, ii-b, iii-a, iv-c
   4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) మధ్యప్రదేశ్ 2) బిహార్
   3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
   1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
   2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
   3) జొరసొప్పా – కర్ణాటక
   4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్



   3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్
   2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
   4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
   3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
   1) మెరీనా బీచ్ – తమిళనాడు
   2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
   3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
   4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
   i) అర్జున a) కేరళ
   ii) చెరాయ్ b) గోవా
   iii) శంకరపూర్ c) గుజరాత్
   iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
   1) i-c, ii-d, iii-b, iv-a
   2) i-d, ii-a, iii-b, iv-c
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) గోవా
   3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
   1) అండమాన్ దీవులు
   2) నికోబార్ దీవులు
   3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
   1) గంగా డెల్టా 2) లక్షదీవులు
   3) అండమాన్ దీవులు
   4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
   1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
   3) కమౌటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
   3) మలబార్ తీరం
   4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) కెనరాతీరం – కర్ణాటక
   2) మలబార్ తీరం – కేరళ
   3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
   4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
   3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
   1) కళింగ తీరం – ఒడిశా
   2) కోరమాండల్ తీరం – తమిళనాడు
   3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
   4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
   1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
   3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) కర్ణాటక 2) కేరళ
   3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
   1) గుజరాత్ 2) మహారాష్ట్ర
   3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
   1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
   3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
   1) సాంబర్ 2) దాల్
   3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
   1) సాంబార్ 2) చిలకా
   3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
   1) రాస్ 2) సుహేళి
   3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
   1) భారత్, మయన్మార్
   2) భారత్, మాల్దీవులు
   3) భారత్, బంగ్లాదేశ్
   4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
   1) 12 నాటికల్ మైళ్లు
   2) 120 నాటికల్ మైళ్లు
   3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
   1) ఉత్తర అండమాన్ దీవులు
   2) లిటిల్ అండమాన్ దీవులు
   3) గ్రేట్ నికోబార్ దీవులు
   4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
   1) ఉత్తర అండమాన్
   2) మధ్య అండమాన్
   3) దక్షిణ అండమాన్
   4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
   1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
   3) దక్షిణ అండమాన్
   4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
   1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
   3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
   a) 161 b) 183 c) 181
   d) 153 e) 157
2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
   a) 458 b) 438 c) 442
   d) 448 e) 452
3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
   a) 288 b) 296 c) 294
   d) 282 e) 276
4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
   a) 183
   b) 177
   c) 185
   d) 187
   e) 181
5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
   a) 134 b) 188 c) 185
   d) 175 e) 184


Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established


6. I. $14x^2 + 29x - 18 = 0$
   II. $8y^2 - 25y - 28 = 0$
7. I. $6x^2 + 23x - 35 = 0$
   II. $7y^2 - 9y - 46 = 0$
8. I. $x^2 = 6889$
   $y = \sqrt{7142 - 253}$
9. I. $6x - 11y = 132$
   II. $8x + 9y = 34$
10. I. $6x^2 - 21x + 18 = 0$
    II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
    a) South and Central Asia
    b) Unspecified c) Europe
    d) South of Sahara
    e) Latin America and Caribbean
12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
    a) 780 b) 820
    c) 815 d) 860
    e) 845
13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
    a) 31.12% b) 39.82%
    c) 24.28% d) 34.28%
    e) 36.78%
14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
    a) 1687 : 4025 b) 1683 : 4031
    c) 4031 : 1683 d) 4025 : 1686
    e) None of these
15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
    a) 33.33% b) 23.33%
    c) 16.66% d) 24.68%
    e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
    a) 1168.74 b) 1248.24
    c) 1186.74 d) 1824.14
    e) None of these
17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
    a) 12442 b) 18462
    c) 19628 d) 17442
    e) None of these
18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
    a) 26421 b) 15211
    c) 16611 d) 14211
    e) None of these
19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
    a) 126.1 b) 135.1
    c) 145.1 d) 129.1
    e) None of these
20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
    a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
    d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
   $= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
   = 63 + 98 = 161 ***Ans: a***
2. Total number of visitors in Museum A on Saturday
   $= 400 \times \frac{150}{100} = 600$
   Total number of visitors in Museum B on Saturday
   $= 120 \times \frac{115}{100} = 138$
   Now, total number of female visitors in Museum A and B together on Thursday
   $= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
   $\therefore$ Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
   = 738 − 290 = 448 ***Ans: d***
3. Number of female visitors on Friday in Museum B = 50% of
   $188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
   Number of (male + female) visitors in Museum B on Friday
   $\therefore 50\% \Rightarrow 141$
   $\therefore 100\% \Rightarrow 141 \times 2 = 282$ ***Ans: d***
4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***
5. Required average
   $= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
   $= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
   Ans: a
6. $14x^2 - 7x + 36x - 18 = 0$
   $(2x - 1)(7x + 18) = 0$
   $x = \frac{1}{2}, \frac{-18}{7}$
   $8y^2 + 32y - 7y - 28 = 0$
   $(y + 4)(8y - 7) = 0$
   $y = -4, \frac{7}{8}$
   Hence relation cannot be established ***Ans: e***
7. $6x^2 + 30x - 7x - 35 = 0$
   $(x + 5)(6x - 7) = 0$
   $x = -5, \frac{7}{6}$
   $7y^2 + 14y - 23y - 46 = 0$
   $(y + 2)(7y - 23) = 0$
   $y = -2, \frac{23}{7}$
   Hence, relation cannot be established ***Ans: e***
8. I. $x^2 = 6889$
   $\therefore x = \sqrt{6889} = \pm 83$
   II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
   Hence $x \le y$ ***Ans: b***
9. I. $6x - 11y = 132$ —— (i)
   II. $8x + 9y = 34$ —— (ii)
   Equation (i) × 4 − (ii) × 3 gives
   $24x - 44y = 528$
   $\underline{24x + 27y = 102}$
   $-71y = 426$ $\therefore y = -6$
   Putting the value of y in equation (i), we get $x = 11$
   Hence, $x > y$. ***Ans: a***
10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
    $(x - 2)(2x - 3) = 0$
    $x = 2, \frac{3}{2}$
    $7y^2 - 49y + 3y - 21 = 0$
    $(y - 7)(7y + 3) = 0$
    $y = 7, \frac{-3}{7}$
    Hence, relation can't be established ***Ans: e***
11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
    $= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 =$ Rs. 820
    Ans: b
13. Required % =
    $= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
    $= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
    Ans: d
14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
    Required Ratio
    $= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
    $\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***
15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***
16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
    Ans: a
17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***
18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***
19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
    ? = 135.1 ***Ans: b***
20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
    $= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
    Ans: c

విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలు దారుణం

విద్యా వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రభుదాసు



రేపల్లె రూరల్ : ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలు తీసుకురావడం దారుణమని విద్యా వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.ప్రభుదాసు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై మొదటి వారంలో విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ప్రజాభిప్రాయం కోసం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ సూల్స్ యాక్ట్–2017ను నిరసిస్తూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో ఆదివారం విద్యా వికాస వేదిక, యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా, నాలెడ్జ్ సెంటర్‌గా మార్చాలని చెబుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో కోతలు పెడుతోందన్నారు. ప్రతి పాఠశాలలో ల్యాబ్, లైబ్రేరీ, కంప్యూటర్ విద్య, ఉచిత ఇంటర్నెట్‌లు ఇప్పటికి అమలులోకి రాలేదన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేక మూత పడుతున్నాయని తెలిపారు. మరోవైపు కార్పొరేట్ పాఠశాలలకు అగ్రతాంబూలం ఇస్తూ యాక్టు లు తెస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి మొత్తం కార్పొరేట్‌కు అప్పజెప్పే ప్రయత్నాల్లో భాగంగానే యాక్ట్ వచ్చినట్లు స్పష్టం అవుతోందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.సాయిప్రసాద్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ కన్వీనర్ ఎం.గౌస్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎల్.గోపి పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం తిరుగుబాటు తరహా ఉద్యమాలు



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో శంకరరావు

నగరంపాలెం(గుంటూరు) : బీసీలు రాజ్యాధికారం కోసం ప్రభుత్వాలపై తిరుగుబాటు తరహా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం పాత గుంటూరులోని ఓ ఫంక్షన్‌హాల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా చైనా, జపాన్, క్యూబా వంటి దేశాల్లో బడా పారిశ్రామికవేత్తల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రాజ్యాధికారం కోసం పీడిత, అణగారిన, బడుగు, బలహీన వర్గాలు తిరుగుబాటు ఉద్యమాలు చేసి సాధించుకున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు మాత్రం చట్టసభల్లో తగిన స్థానం కల్పించడం లేదన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, పదోన్నతుల్లో, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

త్వరలో బీసీల రాజకీయ పార్టీ

బీసీల నుంచి వస్తున్న ఒత్తిడికి అనుగుణంగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయటానికి త్వరలో నిర్ణయం తీసుకుంటున్నామని కృష్ణయ్య తెలిపారు. గ్రామస్థాయి నుంచి యువజన, మహిళా, విద్యార్థి, ఉద్యోగ కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సంఘాన్ని రాష్ట్రస్థాయిలో పటిష్టపరుస్తామన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్ యాదవ్, ఐజీ ఏసురత్నం ప్రసంగించారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశానికి హాజరైన 13 జిల్లాల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు సంఘ పటిష్టత, రాజకీయపార్టీ ఏర్పాటు ఆవశ్యకత, తదితర అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆల్‌మండ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మన అభిమతం.. సమాజ హితం కావాలి

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు



మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వేదికపై గవర్నర్ నరసింహన్, మంత్రి కామినేని, కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు

ఆత్కూరు (గన్నవరం రూరల్) :

సమాజ హితం మన అభిమతం కావాలి, అందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయటం తమకెంతో ఇష్టమని చెప్పారు. పేదలకు వైద్యం అందుబాటులో లేదని, వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఉపయోగ పడతాయన్నారు. పేదలకు సేవ చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. దాని కోసం 17 ఏళ్ల క్రితం ట్రస్ట్‌ను ప్రారంభించామని చెప్పారు. ఈ సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఉన్న సాంఘిక అసమానతలు, దారిద్ర్యం పారద్రోలేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజలు కృషి చేయాలన్నారు. మన కోసం మాత్రమే కాక సమాజ హితం కోసం జీవించే విధంగా అందరూ ఉండాలని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో ఈ జీవనం భాగమని చెప్పారు. దేశమంటే మట్టికాదోయ్ మనుషులోయ్ అన్న గురజాడ మాటలను గుర్తు చేస్తూ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని వివరించారు. స్వర్ణభారత్ లాంటి ట్రస్ట్‌లు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో మరిన్ని ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ మాట్లాడుతూ పేదలకు వైద్య సౌకర్యాలు మెడికల్ క్యాంపుల ద్వారా అందుబాటులోకి రావటం హర్షించదగ్గదన్నారు. గ్రామీణ నేపథ్యం ఎక్కువగా ఉన్న ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఈ ట్రస్ట్‌ల వల్ల మేలు జరుగుతుందని చెప్పారు. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వటం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించటం గొప్ప విషయమని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రస్ట్ నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, కలెక్టర్ వి.లక్ష్మీకాంతం, నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనంగా వీడ్కోలు పలికారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కార్యక్రమాల్లో పాల్గొని చెన్నై వెళ్తున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనంద బాబు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్, డీజీపీ నండూరి సాంబశివరావు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ నా రోల్ మోడల్

విద్యార్థులతో ఉపరాష్ట్రపతి ముఖాముఖి

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నా రోల్‌మోడల్ అని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెప్పారు. ఆదివారం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మెడికల్ క్యాంపు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కళాశాలల విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మీ విజయానికి ఫార్ములా ఏమిటి అని చరిత అనే విద్యార్థిని అడిగిన ప్రశ్నకు కష్టపడి పని చేయటం, క్రమశిక్షణ, అంకితభావం, నిజాయతీతో సేవ చేయటం అని చెప్పారు. వల్లభాయ్ పటేల్ తన రోల్ మోడల్ అని పేర్కొన్నారు. నిషిత అనే విద్యార్థిని సబ్జెక్టుల్లో విజ్ఞానం సంపాదించటం ఎలా అని ప్రశ్నించగా పుస్తక పఠనం, వివిధ రంగాలలో రాణిస్తున్న వారి అనుభవాలు తెలుసుకోవటం, సమస్యల పట్ల అవగాహన పెంచుకోవటం మార్గమన్నారు. శివగాయత్రి అనే విద్యార్థిని అనుబంధాలు మరిచిపోతున్న ఈ రోజుల్లో మీ స్పందన ఏమిటని ప్రశ్నించగా ఉద్యోగం కోసం చదువుదామనే ఆలోచన మంచిది కాదని, విజ్ఞానాన్ని సంపాదించటం లక్ష్యంగా సాగాలని చెప్పారు. కుటుంబ వ్యవస్థ కాపాడుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా 30 శాతం నిరక్షరాస్యత ఉండటంపై రేణుకా అనే విద్యార్థిని ప్రశ్నించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యతనిస్తున్నాయని, మరింత విద్యాభివృద్ధికి కృషి జరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు చదువును మధ్యలోనే ఆపివేస్తున్న విషయంపై కర్నూలుకు చెందిన ఫర్వీన్ అడిగిన ప్రశ్నకు ఉపరాష్ట్రపతి సమాధానం ఇస్తూ ప్రధాని నరేంద్రమోదీ పేదరిక నిర్మూలన, ముద్రా యోజన వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని, వీటి ద్వారా పేదలకు శిక్షణ, ఉపాధి జీవన పరిస్థితులలో మార్పులు వచ్చేందుకు కృషి జరుగుతోందని వివరించారు.



వెంకయ్య నాయుడికి ప్రశ్నలు వేస్తున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన

మద్దిరాల (చిలకలూరిపేట రూరల్) : విద్యార్థులు అభ్యసించిన పాఠ్యాంశాలకు అనుగుణంగా వారికి ఉన్న తెలివితేటలను పరీక్షించేందుకే కేంద్రప్రభుత్వ పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రాంతీయ ఎగ్జిబిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్వీడీ విజయకుమారి చెప్పారు. మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణలోని ఆడిటోరియంలో ఆదివారం దక్షిణ భారత వైజ్ఞానిక పోటీలను ఆదివారం ప్రారంభించి ప్రసంగించారు. ఈ పోటీలకు ఎనిమిది క్లస్టర్‌ల పరిధిలోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు అండమాన్ నికోబార్, యానం, పాండిచేరి కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 94 మంది నవోదయ విద్యార్థులు నమూనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానంగా సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, ఘనవ్యర్థాల నుంచి ప్రయోజనకర ఉత్పత్తుల రూపకల్పనలతో వీటిని ప్రదర్శించారని వివరించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించారు. శరీరంలో చేరిన డ్రగ్స్(ఆల్కాహాల్, నికోటిన్, మారఫన్, కొకైన్, గంజాయి) తదితర మత్తు మందులు బహిష్కృతం చేసే విధానాన్ని నవోదయ విద్యాలయానికి చెందిన 12వ తరగతి బైపీసీ విద్యార్థి మెల్కీ షిఫ్రా వివరించిన తీరు ఆకట్టుకుంది. ఇలా పలువురు విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు ఆలోచింపజేశాయి.



శరీరంలో డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసే విధానం వివరిస్తున్న విద్యార్థిని మెల్కీ షిఫ్రా

కొనసాగిన కబడ్డీ పోటీలు

విద్యార్థులకు విద్యతో అన్ని విషయాలను అవగతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సీఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో దక్షిణ భారత ప్రాంతీయ స్థాయి 28వ కబడ్డీ పోటీలు రెండో రోజైన ఆదివారం కొనసాగాయి. వైజ్ఞానిక ప్రదర్శన పరిశీలకులు గుణశేఖర్, శ్రీసాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సి.ప్రభాకరరెడ్డి, డిప్యూటీ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య, అధ్యాపకులు బి.ఆదినారాయణ, సుధీర్‌కుమార్, లక్ష్మణరావు, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



కర్నూలు, షిమోడా జట్ల మధ్య కబడ్డీ పోటీ

కబడ్డీ పోటీల్లో విజేతలు..

ఆదివారం జరిగిన పోటీల్లో అండర్ – 19 బాలుర విభాగంలో మాండ్యా క్లస్టర్‌పై శ్రీకాకుళం క్లస్టర్ విజయం సాధించింది. అండర్–17 విభాగంలో మాండ్యా క్లస్టర్‌పై కరీంనగర్ క్లస్టర్ గెలుపొందింది. అండర్ –14 విభాగంలో కరీంనగర్ క్లస్టర్‌పై మాండ్యా క్లస్టర్ విజేతగా నిలిచింది. బాలికల విభాగంలో అండర్–19 విభాగంలో భీజాపూర్‌పై శ్రీకాకుళం క్లస్టర్ గెలుపొందింది. అండర్ –17 విభాగంలో కర్నూలు క్లస్టర్‌పై షిమోగా క్లస్టర్ విజయం సాధించింది. అండర్ –14 విభాగంలో కరీంనగర్‌పై మాండ్యా క్లస్టర్ జట్టు గెలుపొందింది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot


e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ప్రయో'జనం'

పోలీస్, రవాణా శాఖల 'మీ సేవలు'

- పోలీస్, ఆర్టీవో సేవలు సులభతరం
- ఫిర్యాదులు కూడా మీసేవ ద్వారానే..

తెనాలి రూరల్ :

ప్రభుత్వం పౌరులకు అందించే సేవలు ఆన్‌లైన్ విధానం ద్వారా సులభంగా చేరుతున్నాయి. ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా కంప్యూటర్ సహాయంతో ఇంటి వద్ద నుంచే సేవలు పొందే విధంగా ఇప్పుడిప్పుడే ప్రభుత్వాలు అడుగులు ముందుకేస్తున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ శాఖ ఈ విషయంలో కొంచెం ముందుందనే చెప్పాలి. అలాగే పోలీసు, రవాణా శాఖలకు సంబంధించి పలు సేవలు మీ-సేవా కేంద్రాల ద్వారా లభ్యమవుతున్నాయి. సులభతరంగా సేవలు పొందే అవకాశం ఉన్నా, అవగాహన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ స్టేషనుకు వెళ్లకుండా నేరుగా మీ కేంద్రాల ద్వారా కొన్ని ఫిర్యాదులు, అర్జీలు సమర్పించవచ్చు.

సాధారణంగా పోలీస్ స్టేషనుకు వెళ్లాలంటే కాస్తంత బెరుకు ఉంటుంది. విద్యార్థులు తమకు చెందిన సర్టిఫికెట్లు పోగొట్టుకుంటే, పోలీస్ స్టేషనుకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఈలోగా అక్కడి సిబ్బంది రకరకాల ప్రశ్నలు, ఆ వాతావరణం అంటేనే హడలిపోతుంటారు. ఒక్క సర్టిఫికెట్లు పోయాయనే కాదు, ఇంకా పలు సేవలను పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే మీ-సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చు.

పోలీసు శాఖకు సంబంధించి..

ఎవరైనా ఓ వ్యక్తి తన చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు పోగొట్టుకుంటే, గతంలో లాగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ఫిర్యాదు ఇచ్చి, స్టేషన్ సిబ్బందికి వీలయినప్పుడు సర్టిఫికెట్ పొందడం కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ఇప్పుడా ఇబ్బంది లేకుండా నేరుగా మీ-సేవా కేంద్రానికి వెళ్లి, తెల్ల కాగితంపై ఫిర్యాదును రాసి అందులోని సిబ్బందికి ఇస్తే సరిపోతుంది. సర్టిఫికెట్లు పోయిన ప్రదేశం ఏ స్టేషను పరిధిలోకి వస్తుందో తెలుసుకుని, ఫిర్యాదులో తెలియజేయాలి. ఫిర్యాదును అక్కడి సిబ్బంది స్వీకరించి, పోలీసు శాఖకు సంబంధించి సర్వర్‌కు అప్‌లోడ్ చేస్తారు. అక్కడి నుంచి సంబంధిత స్టేషనుకు ఫిర్యాదు వెళుతుంది. వారు పరిశీలించి, బాధితులతో మాట్లాడి, తిరిగి వివరాలను అప్‌లోడ్ చేస్తారు. మీ-సేవలో మూడు రోజుల్లో సర్టిఫికెట్ పొందే వీలుంటుంది. ఇవేగాక ప్రైవేటు శుభకార్యాలకు బందోబస్తు, మైక్ అనుమతులు, ఉద్యోగాలకు సంబంధించి అవసరమయ్యే క్యారెక్టర్ / ఎన్‌వోసీ, వాహనాలకు సంబంధించి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు వంటి సేవలు కూడా మీ సేవ ద్వారా పొందవచ్చు.

రవాణా శాఖకు..

రవాణా శాఖకు సంబంధించి పలు సేవలు మీ సేవా కేంద్రాల ద్వారా లభిస్తున్నాయి. ముఖ్యంగా లెర్నర్ లైసెన్సు (ఎల్ఎల్ఆర్), డ్రైవింగ్ లైసెన్సులకు స్లాట్ బుక్ చేసుకోవడం మీ సేవా కేంద్రాల ద్వారానే జరుగుతుంది. ఎస్ఎల్ఆర్ / డీఎల్ అవసరమైనవారు మీ సేవా కేంద్రాలకు వెళ్లి, విచారిస్తే స్లాట్ ఖాళీ ఉన్న తేదీలను అక్కడి సిబ్బంది తెలియజేస్తారు. వాటిల్లో మనకు సౌలభ్యంగా ఉండే తేదీని ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవచ్చు. అతేకాక, పబ్లిక్ (పసుపు రంగు నంబరు ప్లేట్లు ఉన్న) వాహనాలకు సంబంధించి త్రైమాసిక పన్ను చెల్లింపు మీ-సేవా కేంద్రాల ద్వారానే జరుగుతుంది. ఈ సేవలన్నింటికి నిర్ణీత రుసుములు ఉన్నాయి. ఉదాహరణకు మైకు అనుమతికి, ఎన్ని మైకులు వినియోగిస్తారు, ఎన్ని రోజులకు కావాలి అన్న అంశాలను పరిశీలించి, తగిన రుసుమును మీ-సేవా సిబ్బంది తెలియజేస్తారు. ఇలా రుసుం చెల్లించి సులభంగా సేవలను పొందవచ్చు.

భవిష్యత్‌లో మదర్సా మరింత అభివృద్ధి చెందాలి..

మజ్లిసె ఇల్‌మియా ఏపీ. తెలంగాణ అధ్యక్షుడు మౌలానా అక్బర్

జగ్గయ్యపేట అర్బన్ : అత్యంత అరుదైన మదర్సా జామియా ఇస్లామియా రౌజతుల్ బనాత్ (అరబిక్ పాఠశాల) జగ్గయ్యపేటలో ఉండటం అభినందనీయమని మజ్లిసె ఇల్‌మియా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు మౌలానా ముఫ్తి సయ్యద్ అక్బర్ సాహెబ్ పేర్కొన్నారు. మదర్సాలో ఐదేళ్ల ఆలీం కోర్సును పూర్తి చేసిన సందర్భంగా ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో డిగ్రీ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ మహ్మద్ అక్బర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలీం కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన 47 మంది విద్యార్థినులకు పట్టాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అక్బర్ సాహెబ్ మాట్లాడుతూ జగ్గయ్యపేటలో ఉన్న మదర్సా భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సుమారు 3 వేల మంది ముస్లింలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మతాధిపతులు ముఫ్తి అబ్దుల్ మొగిని సాహెబ్ (హైదరాబాద్), మౌలానా ఫసి ఉద్దీన్ (వరంగల్), మౌలానా అబ్దుల్ హాలీ (బద్వేల్), స్థానిక మత పెద్దలు షేక్ ఖాజా మొహిద్దీన్ (ముఫ్తి)తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది ముఫ్తిలు, ఆలీం సాహెబ్‌లు, మత గురువులు, మహిళలు పాల్గొన్నారు.

29న శతాధిక కవితార్చన

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీ శతాధిక కవితార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశ్వమాతా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నిడుమోలు రమా సత్యనారాయణ ఒక ప్రకటలో తెలిపారు. బీఆర్‌టీఎస్ రోడ్డులోని గాయత్రి కన్వెన్షన్ హాల్‌లో 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత వెన్నెల కంటి, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బీవీ. రమణారావు పాల్గొంటారని తెలిపారు. పుస్తకావిష్కరణలు, కవి పండిత సత్కార కార్యక్రమాలుంటాయని వెల్లడించారు.

జేఎమ్ఎస్ యోగభారతి ఆధ్వర్యంలో..

29 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సంగీత కళాశాల నుంచి బీఆర్‌టీఎస్ రోడ్డులో భాషా యాత్ర పేరుతో ర్యాలీ నిర్వహించనున్నట్లు యోగ భారతి నిర్వాహకులు జంగం విజయకుమార్ తెలిపారు.

శిలంబం పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్ : 3వ రాష్ట్రస్థాయి శిలంబం (కర్ర సాము) పోటీలు ఆదివారం స్థానిక బీఆర్ స్టేడియంలో జరిగాయి. జెడ్పీ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, అర్బన్ అడిషినల్ ఎస్పీ వైటీ. నాయుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జానీమూన్ మాట్లాడుతూ కర్ర సాముతో శరీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. వైటీ. నాయుడు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆత్మరక్షణకు దోహదపడే క్రీడ కర్రసాము అని చెప్పారు. అసోసియేషన్ చైర్మన్ పోత్తూరి రామకృష్ణారావు, శివ శంకర్, పొత్తూరి గురుబ్రహ్మం, సీహెచ్ కోటేశ్వరరావు, పొత్తూరి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో పెరిగిన రైతు ఆత్మహత్యలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పీ. మధు

ప్రొద్దుటూరు (కంకిపాడు) : టీడీపీ పాలనలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని, రైతు సంక్షేమం పూర్తిగా అటకెక్కిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పీ. మధు విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, రైతాంగ సమస్యలపై ప్రొద్దుటూరు స్థూపాల సెంటరులో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గిట్టుబాటు ధర కోసం డెబ్బై ఏళ్లుగా పోరాటం సాగిస్తున్నామన్నారు. టీడీపీ, బీజేపీలు గిట్టుబాటు ధర కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. చంద్రబాబు మూడో పర్యాయం అధికారంలోకి వచ్చి, వ్యవసాయ సంక్షేమ విధానాలకు స్వస్తి పలికారని మండిపడ్డారు. గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం దిగుమతుల పేరుతో స్వదేశీ వ్యవసాయ, పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఆత్మహత్యలు పెరిగాయన్నారు. సుబాబుల్ రైతుకి గిట్టుబాటు ధర అందించలేక పోతోందని విమర్శించారు. రుణమాఫీ అమలు, పంటలకు గిట్టుబాటు ధర కల్పనపైనా పార్లమెంటులో ప్రత్యేక చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ఈనెల 17న కంచికచర్ల నుంచి రైతాంగ పాదయాత్ర చేపట్టామన్నారు.

చంద్రబాబుకి పోయేకాలం వచ్చింది..

చంద్రబాబుకి, ఆ ప్రభుత్వానికి పోయే కాలం వచ్చిందని మధు అన్నారు. ఉప రాష్ట్రపతి పౌర సన్మానం కోసం విద్యార్థులు, డ్వాక్రా, అంగన్‌వాడీ, రేషన్ డీలర్లను సైతం రోడ్డుకు లాగాడని, సీఎంకు పోయే కాలం వచ్చిందా? అని జనం తిట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నంద్యాలలో నోట్లు కుమ్మరించారని, డబ్బు పంచి, ఓట్లు కొని, అధికారంలోకి రావాలని చూస్తున్నారని, డబ్బు పంచటం, దోచుకోవటం పనిగా టీడీపీ పని చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ ఎక్కడ వదిలేస్తుందోనన్న భయంతోనే వెంకయ్యకు పౌర సన్మానం నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, వీ. కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆర్. రఘు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. హరిబాబు, వై. నర్సింహారావు, డివిజన్ కార్యదర్శి శివ నాగేంద్రం, నాయకులు పంచకర్ల రంగారావు, ఈడా కోటేశ్వరరావు, గుర్రం కుమారి, చౌటపల్లి రవి, తాడంకి నరేష్, దాకరపు సుందరం తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అంధుల నృత్య ప్రదర్శన



గురువు నాగరాజు, భరతనాట్య బృందం సభ్యులను సన్మానిస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

విజయవాడ కల్చరల్ : తప్పని అడుగులు, స్వరాలకు అనుగుణంగా నడక, సమయం తప్పని నృత్య విన్యాసాలు.. వెరసి అంధుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. సువర్ణ వెంకటేష్ నృత్య పర్యవేక్షణలో బెంగళూరుకు చెందిన ఆర్టిక్యులేట్ ఎబిలిటీ బృందంలోని సభ్యులైన అంధులు ప్రదర్శించిన భరతనాట్య విన్యాసాలు మనోహరంగా సాగాయి. భాషా సాంస్కృతిక శాఖ వారాంతపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగీత కళాశాలలో భరతనాట్య ప్రదర్శన నిర్వహించింది. కార్యక్రమాలను నాట్యాచార్య నాగరాజ్ పర్యవేక్షించగా, బూసే గౌడ, గురుప్రసాద్, సతీష్‌రావ్, శివస్వామి నృత్యాలను అభినయించారు. నృత్యాలను ప్రారంభించిన డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కళా ప్రదర్శనలకు అంధత్వం అడ్డుకాదని కళాకారులు నిరూపించారని అభినందించారు. సాధన ద్వారా ఉన్నత శిఖరాలకు చేరు కోవచ్చునని చెప్పారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ భాషా సంస్కృతుల అభివృద్ధికి తమ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రతి వారం సంగీత, నృత్య అంశాలకు వేదికగా సంగీత కళాశాల నిలుస్తోందని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో వారాంతపు కార్యక్రమాలు నిర్వహించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, ది కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులను అతిథుల చేతుల మీదుగా సత్కరించారు.



సంగీత కళాశాలలో ఆర్టిక్యులేట్ ఎబిలిటీ బృంద సభ్యుల నాట్య ప్రదర్శనలు

వేప కషాయంతో గులాబీ రంగు పురుగుకు చెక్

ఈవారం వ్యవసాయ సూచనలు



జిల్లాలో చాలా ప్రాంతాల్లో సాగుచేస్తున్న పత్తిని గులాబీ రంగు పురుగు ఆశించింది. దానిని సకాలంలో గుర్తించి, నివారించాలి. లేకుంటే దిగుబడులు పడిపోతాయి. గులాబీ రంగు పురుగు తన గుడ్లను గూడ, పువ్వు, రక్షక పత్రాల మధ్యలో, మొగ్గలపై పెడుతుంది.

- పొదిగాక గొంగళి పురుగులు వెంటనే కాయలోకి ప్రవేశించడం వల్ల రసాయన పురుగు మందుల వినియోగం కంటే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా వీటి ఉధృతిని కొంత వరకు తగ్గించవచ్చు.
- పంట విత్తిన 45 రోజుల నుంచి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి. వరుసగా 3 రోజులు 8 తల్లి రెక్కల పురుగుల పడటం గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- కింద రాలిపోయిన మొగ్గలు, పిందెలను, పగలకుండా ఉండిపోయిన గుడ్డ కాయలను ఏరి నాశనం చేయడం ద్వారా తొలిదశలో పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.
- ట్రైకోగ్రామా పరాన్న జీవులను ఎకరానికి 60వేల చొప్పున పూత పూర్తిస్థాయిలో ఉన్నప్పుడు విడుదల చేయడం వల్ల పురుగు గుడ్ల దశను నివారించవచ్చు.
- గులాబీ రంగు కాయ తొలుచు పురుగు గుడ్లను గమనించడం కష్టం కనుక తొలుత గుడ్లను పొదగకుండా 5 శాతం వేప గింజల కషాయం లేదా 5 మిల్లీలీటర్ల వేప నూనెను ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఆర్థిక నష్ట పరిమితి దాటినట్లయితే క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్ల లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మిల్లీలీటర్ల లేదా ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్ల లేదా థయోడికార్బ్ 1.5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో అంతర కృషికి అనువైన సమయం

మొక్కజొన్న విత్తిన 20, 35 రోజుల దశలో పైరుతో పాటుగా మొలచి పెరుగుతున్న కలుపు మొక్కల నివారణకు సాళ్ల మధ్య అంతరకృషి చేయాలి. అంతరకృషి చేయడానికి అవకాశం లేని చోట్ల కలుపు మందులు ఉపయోగించి కలుపు నివారణ చేపట్టవచ్చు.

- 2,4డీ అమోనియం సాల్టు(58శాతం) ఎకరానికి 400 మిల్లీలీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే వెడల్పు ఆకుల కలుపు మొక్కలు, లేతదశలో ఉన్న తుంగను నివారించవచ్చు.
- గడ్డిజాతి, వెడల్పాటి కలుపు ఉన్నప్పుడు మొక్కజొన్న మొక్కల పైన పడకుండా తగిన జాగ్రత్తతో పారాక్వాట్ (24శాతం) మందు ఒక లీటరు/ఎకరా చొప్పున 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేసి కలుపు నివారణ చేయవచ్చు.
- టెంబో్ట్రయాన్ (34.4శాతం) 115 మిల్లీలీటర్లు/ఎకరా లేక టోప్రామిజోన్ (33.6శాతం) 30 మిల్లీలీటర్లు/ ఎకరా మొక్కజొన్న విత్తిన 20–30 రోజులకు పిచికారీ చేసి మొక్కజొన్న పెరిగే దశలో అన్ని రకాల కలుపు మొక్కలను నివారించవచ్చు.
- ఈ మందుల వల్ల మొక్కజొన్న పైరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. మొక్కజొన్నలో 45 రోజుల వరకు కలుపు లేకుండా యాజమాన్యం చేస్తే, ఆ తరువాత పైరు పెరిగి సాళ్ల మధ్య దూరం కమ్ముకోవడం వల్ల కలుపు బెడద ఉండదు.

వరిలో..

- వరి నాట్లు ఆలస్యమైనప్పుడు పైరును ఉల్లికోడు ఆశించే అవకాశం ఉంది. నాటిన తర్వాత ఈ పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటినట్లయితే ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ లేదా ఫోరేట్ 10జీ 5 కిలోలు నాటిన 10–15 రోజుల మధ్య వేసి నివారించాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మరలా 15 రోజులకు క్లోరోపైరిఫాస్ 2 మిల్లీలీటర్ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వరి తర్వాత వరి పండించే విధానంలో తెగుళ్ల అధికంగా పంటను ఆశించడానికి అవకాశం ఏర్పడుతుంది. కనుక రెండో పంట (దాళ్వా) తరువాత, నాట్లకు ముందు పొలంలో గత పంట అవశేషాలు, కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలి.

మినుము/పెసర సాగులో..

తలమాడు లేదా మొవ్వకుళ్లు : ఇది వైరస్ వల్ల కలిగే తెగులు. దీని వ్యాప్తికి తామర పురుగులు దోహదపడతాయి. ముఖ్యంగా బెట్ట వాతావరణంలో ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. మొక్క పెరిగే తలభాగం మాడి మొక్కలు ఎండిపోతాయి. ఆకుల అంచులు వెనకకు ముడుచుకొని గిడసబారి రాలిపోతాయి. ఈనెల రక్త వర్ణానికి మారతాయి. ఈ తెగులును నివారించాలంటే తామర పురుగులను నియంత్రించాలి. వీటి నివారణకు 200 గ్రాములు ఎసిఫేట్ లేదా 320 మిల్లీలీటర్లు మోనోక్రోటోఫాస్ లేదా ఫిప్రోనిల్ 300 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 400 మిల్లీలీటర్లు లేదా ఫ్రైసోశాడ్ 60 మిల్లీలీటర్లు ఉధృతిని బట్టి వారం రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి. ఒక అడుగు ఎత్తులో నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 20 ఉంచినట్లైతే తామర పురుగుల ఉధృతిని తెలుసుకొనవచ్చును.

పల్లాకు తెగులు (ఎల్లో మొజాయిక్) : పల్లాకు తెగులు సోకిన మొక్కలు, ఇతర కలుపు మొక్కలను పీకి నాశనం చేయాలి. ఈ వైరస్ తెగులు సంక్రమణకు తెల్లదోమ వాహకంగా ఉపయోగపడుతుంది. పైరుపై ఒక అడుగు ఎత్తులో పసుపు రంగు రేకులను గానీ అట్టలను గానీ ఉంచి వాటి మీద ఆముదం లేక గ్రీజు గానీ పూసినట్లయితే తెల్లదోమ ఉధృతిని తెలుసుకొనవచ్చు.

తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.25 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేక మెటాసిస్టాక్స్ 2 మిల్లీలీటర్లు లేక ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు చొప్పున లీటరు నీటికి కలిపి పురుగుల ఉధృతిని బట్టి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

ఆకుమచ్చ తెగులు : ఈ తెగులు సోకిన ఆకులపై గోధుమ రంగు గుండ్రని చిన్న చిన్న మచ్చలు కనిపించి అనుకూల వాతావరణ పరిస్థితుల్లో ఈ మచ్చలు పెద్దవై ఆకులు ఎండి రాలిపోతాయి. దీని వలన కాయల్లో గింజలు సరిగా నిండవు. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాముల మాంకోజెబ్ లేదా గ్రాము క్లోరోథలోనిల్ లేదా గ్రాము కార్బెండజిమ్ లేదా గ్రాము థయోఫినేట్ మిథైల్‌ను కలిపి వాడటం ద్వారా ఆకుమచ్చ తెగులుతో పాటు బూడిద తెగులును కూడా నివారించవచ్చు.

టీడీపీ సభ్యత్వం ఉంటేనే రుణాలు

- అధికార పార్టీ నేతల కొత్త మెలిక
- పీఎంఏవై రుణాలకూ ఇదే నిబంధన
- నియోజకవర్గ నేత ఇంటి వద్ద అభ్యర్థుల పడిగాపులు


మాజీ ఎమ్మెల్యే ఇంటివద్ద మహిళల పడిగాపులు

తిరువూరు : తమ పార్టీ సభ్యత్వం పొందినవారికే స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేస్తామని అధికార పార్టీ నేతలు పెట్టిన మెలికతో నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 23, 24 తేదీల్లో తిరువూరు పట్టణ పరిధిలో కార్పొరేషన్ రుణాలకు జరిగిన ఇంటర్వ్యూలలో పాల్గొన్న అభ్యర్థులను ఆదివారం తన ఇంటికి పిలిపించుకున్న నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ నల్లగట్ల స్వామిదాసు వారికి రుణం కావాలంటే పార్టీ సభ్యులుగా చేరాలని షరతు విధించారని పలువురు విమర్శిస్తున్నారు. వార్డుల వారీగా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసిన స్వామిదాసు తమ పార్టీ కార్యకర్తలకే రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించామని స్పష్టం చేశారని పేర్కొన్నారు.

స్వామిదాసు నివాసం వద్ద పడిగాపులు

రుణాల కోసం ఇంటర్వ్యూలకు వచ్చిన నిరుద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామిదాసు కరుణ కోసం పడిగాపులు పడ్డారు. పలువురు మహిళలు సైతం తమకు స్వయం ఉపాధి రుణం ఇప్పించాలని వేడుకున్నారు. తిరువూరు పట్టణ పరిధిలో రుణాల కోసం దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఫోన్లు చేసి మరీ అధికార పార్టీకి చెందిన నగరపంచాయతీ వార్డు కౌన్సిలర్లు పిలిపించి సభ్యత్వం తీసుకోవాలని తీవ్ర వత్తిడి తెచ్చినట్లు తెలిసింది. రుణం పొందడానికి సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని టీడీపీ నేతలు చెప్పడంతో గంటల తరబడి వేచిచూసి ప్రయోజనం లేకపోవడంతో ఇంటి ముఖం పట్టారు.


ఇంటర్వ్యూ కోసం క్యూకట్టిన అభ్యర్థులు

ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకూ ఇదే నిబంధన

కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్లకూ తెలుగుదేశం నాయకులు సభ్యత్వం మెలిక పెడుతున్నారు. నగరపంచాయతీ కార్యాలయంలో డబ్బు చెల్లించినా ఇళ్లు మంజూరు కావని, ముందుగా తమ పార్టీ సభ్యులుగా చేరాలని పట్టణ నాయకులు వత్తిడి తెస్తున్నారు. అధికారులకు సైతం ఇదే తరహాలో ఆదేశాలు జారీచేసిన అధికారపార్టీ నేతలు కేంద్రప్రభుత్వ పథకాన్ని సైతం పక్కదోవ పట్టిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందంటున్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయకుంటే ఉద్యమం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అగ్రిగోల్డ్ బాధితులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

నందిగామ : అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని, అవసరమైతే పాలనను స్తంభింపజేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరించారు. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య బస్సు యాత్ర ఆదివారం రాత్రి నందిగామ పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని చంద్ర రాజేశ్వరరావు భవనం వద్ద స్థానిక సీపీఐ నాయకులతోపాటు అగ్రి గోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్లు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ముందుగా సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. అన్యాయానికి గురైన వారికి బదులు అగ్రిగోల్డ్ యాజమాన్యానికి కొమ్ము కాసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. సంస్థ ఆస్తులను వేలం వేసి బాధితులకు న్యాయం చేయాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం మిన్నకుండిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, అప్పులు తీర్చే మార్గం లేక, కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక పలువురు ఏజెంట్లు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, అయినప్పటికీ పాలకులకు కనికరం కలగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చావో రేవో తేల్చుకునేందుకు అగ్రిగోల్డ్ బాధితులను చైతన్యం చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. సెప్టెంబర్ 17వ తేదీలోగా బాధితులకు న్యాయం చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని, రోడ్ల పైనే వంట వార్పు చేపడతామని, పాలన సాగకుండా అడ్డుకుంటామని, ఈ విషయంలో ప్రభుత్వం కాల్పులు జరిపించినా, వెనకాడేది లేదని స్పష్టం చేశారు. యాత్ర సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీపీఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జరబన నాగేశ్వరరావు, చుండూరు వెంకటసుబ్బారావుతోపాటు పెద్ద సంఖ్యలో అగ్రి గోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

నేడు జెడ్పీ సీఈఓ శ్రీదేవి బాధ్యతల స్వీకారం

చిలకలపూడి (మచిలీపట్నం) : జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి (సీఈఓ)గా కె.శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జెడ్పీ సీఈఓగా శ్రీదేవిని నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరిస్తానని ఆమె తెలిపారు.

కృష్ణాజిల్లా | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి



ఉత్తమ చిట్కాలు చెప్పిన వారికి బహుమతులు అందించిన సాక్షి డీజీఎం (అడ్మిన్) కేఎస్ అప్పన్న, ఫ్రీడం రైస్ బ్రాన్ ఆర్ఎం నాగరాజు



సాక్షి హెల్దీ కిచెన్ కార్యక్రమంలో అందించిన కూపన్ల లక్కీ డ్రాలో విజేతలు



ప్రత్యేక బహుమతులుగా కుకింగ్ ఎప్రాన్స్‌ను పొందిన మహిళలు, యువతులు

సాక్షి హెల్దీ కిచెన్... రుచి అదిరెన్

- రుచి, ఆరోగ్యకరమైన వంటకాల తయారీపై వర్క్‌షాపు
- వెజ్, నాన్ వెజ్ వంటకాలపై అవగాహన కల్పించిన నిపుణులు
- పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు



వంటల తయారీపై అవగాహన కల్పిస్తున్న సురేష్‌కుమార్

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : మహిళలు ఇంట్లోనే రుచి, ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకునేలా అవగాహన కల్పించేందుకు 'సాక్షి మైత్రి మహిళ' ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన వర్క్‌షాపునకు విశేష స్పందన లభించింది. ఫ్రీడమ్ రైస్‌బ్రాన్ ఆయిల్ సహకారంతో 'సాక్షి హెల్దీ కిచెన్' పేరుతో బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన ఈ వర్క్‌షాపులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెజ్ అండ్ నాన్ వెజ్ వంటకాల తయారీ విధానం గురించి నిపుణులు వివరించారు. పలు వంటకాలను తయారు చేసి చూపించారు.

ఐదు వంటకాల తయారీపై అవగాహన

ఈ వర్క్‌షాపులో రూట్స్ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఫుడ్ ప్రొడక్షన్ విభాగాధిపతి సురేష్ కుమార్ ఐదు రకాల వంటకాలను తయారు చేశారు. వాటిని తయారు చేసేందుకు కావాల్సిన పదార్థాలు, వంట చేసే విధానం గురించి వివరించారు. హనన్ స్టైర్ ఫ్రైడ్ నూడిల్స్, మలబార్ చికెన్ కర్రీ, సబ్జీ మంగోడి, స్పైసీ చికెన్ స్ట్రిప్స్, పన్నీర్ అండ్ మష్రూమ్ మిలానీ వంటకాలను ఆయన వండుతూ.. తయారీ విధానం గురించి మహిళలకు చక్కగా వివరించారు. అనంతరం వాటి రుచి కూడా చూపించారు. మూడు గంటలపాటు నిర్వహించిన ఈ వర్క్‌షాపులో ఘుమ ఘుమలాడే ఐదు రకాల వంటకాలపై మహిళలకు అవగాహన కల్పించారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ఈ సందర్భంగా సాక్షి డీజీఎం(అడ్మిన్) కేఎస్ అప్పన్న మాట్లాడుతూ 'సాక్షి మైత్రి మహిళ' ఆధ్వర్యాన అనేక అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లోనే రుచి, ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకునేలా అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాపు నిర్వహించినట్లు చెప్పారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ రీజినల్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ 'సాక్షి' ఆధ్వర్యంలో మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.

పలువురు మహిళలకు బహుమతులు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఇచ్చిన కూపన్‌ల ఆధారంగా లక్కీ డ్రా నిర్వహించి నలుగురు మహిళలకు ప్రత్యేక బహుమతులను సాక్షి డీజీఎం (అడ్మిన్) కేఎస్ అప్పన్న, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆర్ఎం నాగరాజు ప్రదానం చేశారు. వర్క్‌షాపులో ఉత్తమ చిట్కాలు చెప్పిన ఐదుగురికి కూడా బహుమతులు అందించారు. మరో పది మందికి ప్రత్యేక బహుమతులుగా కుకింగ్ ఎప్రాన్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి యాంకర్‌గా నీలిమా వ్యవహరించగా, సాక్షి ఈవెంట్స్ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చాలా బాగుంది



నేను ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఇదే తొలిసారి. వర్క్‌షాపు చాలా బాగుంది. వంటకాలు ఎలా తయారు చేయాలో తెలుసుకున్నాను. ఇప్పుడు ఇంట్లోనే తయారు చేసుకోగలననే నమ్మకం ఏర్పడింది. మా లాంటి వారికి ఈ కార్యక్రమం చాలా ఉపయుక్తంగా ఉంటుంది.

– లక్ష్మి, విజయవాడ

అవగాహన పెరిగింది



ఎప్పుడూ రొటీన్‌గా చేసే వంటకాలతోపాటు ఆరోగ్యకరమైన కొత్త వంటకాలను ఎలా తయారు చేయాలో తెలుసుకోగలిగాం. ఈ వర్క్‌షాపులో వెజ్ అండ్ నాన్ వెజ్ వంటకాలు తయారు చేసి చూపించడం, వాటి గురించి వివరించడం చాలా బాగుంది. వంటకాలపై అవగాహన పెరిగింది.

– విజయలక్ష్మి, విజయవాడ

అభినందనీయం



మహిళల కోసం సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యాన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. నేను ఎప్పుడూ సాక్షి పత్రికలో వచ్చే కార్యక్రమాల గురించి చదువుతూ ఉంటాను. ఇప్పుడు సాక్షి హెల్దీ కిచెన్‌లో పాల్గొని, వంటలు తయారు చేయడాన్ని నేర్చుకున్నా.

– ఎస్.మౌనిక, కానూరు

ఓపెన్ చెస్ టోర్నీ విజేత మనోజ్

విజయవాడ స్పోర్ట్స్ : గాంధీనగర్ శారదా కళాశాలలో ఆదివారం జరిగిన జిల్లా ఓపెన్ చెస్ టోర్నీలో సీహెచ్.మనోజ్ విజేతగా నిలిచాడు. గోపికా నాగసాహితి, తుమ్మలపల్లి శ్రీనివాస రావు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. అండర్–7 బాలికల విభాగంలో మెర్రి అమన్, బాలుర విభాగంలో పి.దినేష్, అండర్–9 బాలికల విభాగంలో సంజనప్రియ, బాలుర విభాగంలో డి.సంతోష్, అండర్–11 బాలుర విభాగంలో టి.గ్రీష్మిత, బాలికల విభాగంలో నవీన్ జోయల్, అండర్–13 విభాగంలో నిహారిక, బాలుర విభాగంలో టి.వెంకటసాయితేజ, అండర్–15 విభాగంలో హర్షవర్ధని, బాలుర విభాగంలో వీబీఎస్ఎల్ చాణిక్య, దివ్యాంగుల కేటగిరీలో వినయ్ బాల సాయికుమార్, సూరిశెట్టి జయలక్ష్మి విజేతలుగా నిలిచారు.



ఎ.శ్రీనందిని, మాచవరం, విజయవాడ · హర్ష, చిల్లకల్లు, జగ్గయ్యపేట · వి.ధనుష్, తిరువూరు · దుర్గారావు, విజయవాడ · జె.పృథ్వీ, జగ్గయ్యపేట · వంశీ మణికంఠ, విద్యాధరపురం · ఎం.అనిల్‌కుమార్, గొల్లపూడి · మాధవి, పెనుగంచిప్రోలు · ఎం.జయరామ్, నూజివీడు · వెంకట సత్యనారాయణ, గన్నవరం · ఎం.దుర్గారావు, నున్న · టి.దినేష్, గంపలగూడెం

గణమైన జ్ఞాపకం



చరిత, యనమల కుదురు

వి.లతశ్రీ, జగ్గయ్యపేట

ఎం.రమేష్, కైకలూరు

బాలకృష్ణ, విజయవాడ

ఎ.అఖిల్, కృష్ణలంక, విజయవాడ

వినాయకచవితిని పురస్కరించుకుని 'ఈ-సిటీ' ఆధ్వర్యంలో 'సాక్షి' తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ తలపెట్టిన మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆహ్వానించారు. 'సాక్షి' వాట్సప్‌కు విరివిగా ఫొటోలు పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినాయకచవితి నాడు మట్టి విగ్రహానికి పూజలుచేసి వాటితోనే సెల్ఫీలు దిగి పంపారు. పర్యావరణం ప్రగతికి మార్గమంటూ 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.. - సాక్షి, విజయవాడ



ఎస్.దుర్గాశరణ్య, గన్నవరం · ఎస్.మౌనిక, కానూరు · వి.సాహితి, పటమట, విజయవాడ · జస్వంతి, పటమటలంక




డి.రమాదేవి, విజయవాడ · గోవర్ధన్, మండవల్లి, కైకలూరు



ధీరజ్ నాయక్, విజయవాడ

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9705004927కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.



వైఎల్ఎన్ వేణుగోపాల్, సత్యనారాయణపురం, విజయవాడ · గౌతమ్, మక్కపేట, జగ్గయ్యపేట